WANTED

**జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.**

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:**
**9492580091**

Facebook.varadhinews

# వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com


సంపుటి:2
సంచిక:16
గురువారం,
19.09.2024

## బెంగాల్ రేప్ కేసులో కీలక ఆధారాలు నాశనం


- సాక్ష్యాలను చెరిపేసేందుకు యత్నాలు
- పోలీసుల నిర్లక్ష్యంపై సీబీఐ ఆరోపణలు

**వారధి న్యూస్, కోల్‌కతా:**

ఆర్జీ కర్ వైద్య కళాశాలకు చెందిన జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనలో కోల్‌కతా పోలీసులపై సీబీఐ పలు ఆరోపణలు చేసింది. నిందితుడు సంజయ్ రాయ్‌కు సంబంధించిన వస్తువులను స్వాధీనం చేసుకోవడంలో పోలీసులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొంది. హత్యాచారంలో నిందితుడి ప్రమేయం ఉందని తెలిసినా అతడికి సంబంధించిన




2 లో



## చంద్రుడి నుంచి భూమికి మట్టి, రాళ్లు!

### చంద్రయాన్-4కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

**వారధి న్యూస్, న్యూఢిల్లీ:**

వీనస్ ఆర్బిటర్ మిషన్, గగన్‌యాన్, చంద్రయాన్ 4 మిషన్ల విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లు ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. చంద్రయాన్ 4 ద్వారా చంద్రునిపై నుంచి మట్టిని, శిలలను భూమి పైకి తీసుకురానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. లో ఎర్త్ ఆర్బిట్‌లో 30 టన్నుల పేలోడ్‌లను ఉంచేందుకు నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికల్‌ను ప్రయోగించడానికి కూడా

2 లో




## పెట్టుబడులకు.. తెలంగాణ బెస్ట్

### చైనా తర్వాత ఇక్కడే అనుకూలం

- పీవీ స్ఫూర్తితో నూతన ఎంఎస్‌ఎంఈ పాలసీ
- పరిశ్రమల కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ
- గ్రామాల్లో యువతకు ఉపాధి కల్పిస్తాం
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**వారధి, స్టేట్ బ్యూరో:**

ప్రపంచంలో పెట్టుబడులు పెట్టేందుకు చైనా తర్వాత అత్యంత అనుకూలమైన ప్రాంతం తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా.. ఎంఎస్‌ఎంఈ పాలసీని తీసుకొచ్చామని తెలిపారు. బుధవారం (సెప్టెంబర్ 18న) హైదరాబాద్ మాదాపూర్ శిల్పకళా వేదికలో నూతన ఎంస్‌ఎంఈ పాలసీ 2024ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఐటీ, ఫార్మా అభివృద్ధికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని తెలిపారు. కొవిడ్‌కు వ్యాక్సిన్ తయారీలో కూడా మన రాష్ట్రం ముందుందని వివరించారు. ప్రభుత్వం సరైన విధానాలను కొనసాగించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. విధాన రూపకల్పనలు లేకుండా రాష్ట్రం అభివృద్ధి చెందదని పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా దేశంలో పీవీ నరసింహారావు ఆర్థిక విధానాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పుడు పీవీ నరసింహారావు కృషిని మనం జ్ఞాపకం చేసుకోవాలని




2 లో



## లెక్కలు తప్పు చెప్పావు రేవంత్

- కేసీఆర్‌పై విమర్శలు చేసినా నిజాలు దాగవు
- బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధికి కాంగ్రెస్ లెక్కలే గీటురాయి
- సర్కారుపై కేటీఆర్, హరీశ్ రావు ఆగ్రహం

**వారధి, స్టేట్ బ్యూరో:**

కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ ఎన్ని విమర్శలు చేసినా లెక్కలు మాత్రం అబద్ధాలు చెప్పవని మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు మండిపడ్డారు. బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పాలసీలో బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రస్తావించిన అంశంపై కేటీఆర్, హరీశ్‌రావు ఎక్స్ వేదికగా ట్వీట్లు చేశారు. పదేళ్ల కేసీఆర్ పరిపాలనలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం అభివృద్ధిలో పరుగులు పెట్టిందని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన, ఎంఎస్‌ఎంఈ అభివృద్ధి బీఆర్‌ఎస్ సాధించిన విజయాలను తమ ఘనతగా చెప్పుకోవడం శోచనీయమని హరీశ్‌రావు అన్నారు.

**కేసీఆర్ హయాంలో ప్రగతి పరుగులు : కేటీఆర్**

ఎంఎస్‌ఎంఈల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారికంగా లెక్కలతో సహా వివరించిందని కేటీఆర్ అన్నారు. కేసీఆర్‌పై బురద చల్లాలని తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ లెక్కలు మాత్రం అబద్ధాలు చెప్పవని కేటీఆర్ స్పష్టం చేశారు.



## కేటీఆర్ కుట్రలు మానుకో

- ప్రభుత్వ దవాఖానాల జోలికి రావొద్దు
- నిరుపేదల మనోస్థైర్యాన్ని దెబ్బతీయొద్దు
- మంత్రి దామోదర రాజనర్సింహ వార్నింగ్

**వారధి, స్టేట్ బ్యూరో:**

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరిక జారీ చేశారు. గవర్నమెంట్ ఆసుపత్రులను నాశనం చేసే కుట్రలు మానుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ... గాంధీ

2 లో



## కుమారి ఆంటీకి సీఎం సన్మానం

- వరద బాధితులకు రూ.50వేల విరాళం
- కుమారి ఆంటీని మెచ్చుకుంటున్న నెటిజన్లు

**వారధి, స్టేట్ బ్యూరో:**

కుమారి ఆంటీ.. తెలుగు రాష్ట్రాల్లో ఈ పేరు తెలియని వారు ఉండరు. హైదరాబాద్‌లో రోడ్ సైడ్ ఫుడ్ స్టాల్ పెట్టుకొని వ్యాపారం చేసుకుంటూ జనాలకు తన వంటకాలను రుచి చూపిస్తూ బిజినెస్ చేసిన కుమారీ ఆంటీ సోషల్ మీడియా పుణ్యమా అని ఒక్కసారిగా ఫేమస్ సెలబ్రిటీగా మారిపోయారు. కుమారి

2 లో

## జమిలికి రెడీ..

- కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర..2029 నుంచే అమలు
- రాజ్యాంగ సవరణలు తప్పనిసరి
- పదవీకాలానికి ముందే రద్దవనున్న పలు రాష్ట్ర అసెంబ్లీలు
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఇండియా కూటమి

**వారధి న్యూస్, న్యూఢిల్లీ:**

జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. భారతదేశం వ్యాప్తంగా లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న ఒకే దేశం.. ఒకే ఎన్నికకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ పార్లమెంటుకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరపాలంటూ చేసిన సిఫారసులను బుధవారం మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ సమావేశం అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకరులతో మాట్లాడుతూ.. జమిలి ఎన్నికలకు విస్తృత మద్దతు లభించిందని, వీటిని రెండు దశలలో నిర్వహిస్తామని చెప్పారు. తొలిదశలో లోక్‌సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని అన్నారు. లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, ఆ తర్వాత 100 రోజులలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని



2 లో



## తెలంగాణ టార్గెట్.. వన్ ట్రిలియన్ ఎకానమీ

### మంత్రి శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు

**వారధి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి ఎంఎస్‌ఎంఈల పాలసీని విడుదల చేస్తున్నామని, దీని ద్వారా మా లక్ష్యం, మా ఆలోచన, మా దృక్పథాన్ని రాష్ట్ర ప్రజల ముందు ఉంచుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం

2 లో

## ధనిక రాష్ట్రాల్లో తెలంగాణ నెంబర్ 2

- మొదటి స్థానంలో ఢిల్లీ.. పీఎంఈఏసీ నివేదికలో వెల్లడి
- మూడో స్థానం దక్కించుకున్న కర్ణాటక
- నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచిన హర్యానా, తమిళనాడు



**వారధి, స్టేట్ బ్యూరో:**

మొత్తం 29 రాష్ట్రాలు 9 కేంద్రపాలిత ప్రాంతాలతో కలిసి భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం. మన దేశం కూడా ప్రపంచంలో 5వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. అయితే జీడీపీకి సహకారం విషయానికి వస్తే, దేశంలోని 7 రాష్ట్రాలు మాత్రమే 50 శాతానికి పైగా సహకారం అందిస్తున్నాయి. అంతేకాదు ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి (ఈఏసీపీఎం) సభ్యులు సంజీవ్ సన్యాల్, ఆకాంక్ష అరోరా గత 60 ఏళ్లుగా మారుతున్న భారత ఆర్థిక వ్యవస్థపై 'భారత రాష్ట్రాల రిలేటివ్ ఎకనామిక్ పెర్ఫార్మెన్స్' పేరుతో ఒక నివేదికను విడుదల చేశారు. పట్టుమని పదేళ్లు కూడా లేని రాష్ట్రం ఇప్పుడు దేశంలోనే అత్యంత ధనిక రాష్ట్రాల్లో 2వ స్థానంలో నిలిచింది. పూర్తిగా పట్టణ రాష్ట్రమైన ఢిల్లీ తర్వాత స్థానంలో తెలంగాణ నిలిచింది. ధనిక, పేద రాష్ట్రాలన గుర్తించేందుకు జీఎస్డీపీ, తలసరి ఆదాయం వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకుంటారు. దేశానికి అత్యధికంగా స్థూల జాతీయోత్పత్తి గడించి పెడుతున్న మహారాష్ట్ర, ధనిక రాష్ట్రాల జాబితాలో తొలి 5 స్థానాల్లో నిలవలేకపోయింది. కానీ తొలి 5 స్థానాల్లో తెలంగాణతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు చోటు

2 లో

## జానీ మాస్టర్ లవ్ జీహాద్ కేసు..

- బీజేపీ నేత శిల్పారెడ్డి సంచలన వ్యాఖ్యలు
- పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

**వారధి, స్టేట్ బ్యూరో:**

టాలీవుడ్ ఇండస్ట్రీలో ఓ యువ అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై డ్యాన్స్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ లైంగిక వేధింపుల ఘటనను తీవ్రమైన చర్యగా భావిస్తున్నాం అంటూ బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి పేర్కొన్నారు. ఓ యువతిని ఐదేళ్ల పాటు నరకం చూపించడంతో పాటు, వేధింపులు, దాడులకు పాల్పడటం, మతం మారాలంటూ ఒత్తిళ్లకు గురిచేయడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా

2 లో



వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com






## దొంగతనాల ముఠాను అరెస్టు చేసిన రాజేంద్రనగర్ పోలీసులు

● 60 కేసుల్లో నిందితులు

**వారధి న్యూస్, గండిపేట్:** రాజేంద్రనగర్ పోలీసులు ఐదు మందితో కూడిన దొంగతనాల ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ముఠాపై 60 దొంగతనాలకు పైగా కేసులు నమోదయ్యాయని డీసీపీ సి.హెచ్. శ్రీనివాస్ తెలిపారు. రాజేంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ, ప్రధాన నిందితుడు జి. సుధాకర్ (33) తో పాటు బి. సామ్‌సన్ (22), అమర్‌జీత్ సింగ్ (20), జి. సురేష్ (30)లు నంద్యాల నుంచి హైదరాబాద్ వరకు వివిధ దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు.ఈ నెల 4న బండ్లగూడలో లక్ష్మీనారాయణ కాలనీలో దొంగతనానికి పాల్పడిన తర్వాత, 60 కిలోల బంగారం చోరీ చేసి పరారయ్యారని పేర్కొన్నారు. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా సుధాకర్‌ను గుర్తించి అతని గ్యాంగ్‌ను పట్టుకున్నామని తెలిపారు. ముఠా సభ్యులు మాస్కులు, మంకీ క్యాపులు, పంజాబ్ డ్రెస్సులు వేసుకొని దొంగతనాలు చేసినట్లు చెప్పారు.దొంగతనాలకు ముందు రెండు ద్విచక్ర వాహనాలను కూడా చోరీ చేసినట్లు డీసీపీ వివరించారు. ఐదు నెలల క్రితం నంద్యాలలో అరెస్టు అయిన సుధాకర్ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఐదు కేసుల్లో అరెస్టు అయ్యాడు. సుధాకర్ తమ్ముడు సురేష్ రిసీవర్‌గా ఉన్నాడని, 600 గ్రాముల బంగారం, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## చంద్రుడి నుంచి భూమికి మట్టి, రాళ్లు!

మొదటిపేజీతరువాయి

కేబినెట్ ఆమోదం తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

**2024 నాటికి**

కేంద్ర కేబినెట్ చంద్రయాన్4 మిషన్‌కు ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.2,104.06 కోట్లు కేటాయించారు. భారత వ్యోమగాములను చంద్రునిపై దించడం, వారిని తిరిగి సురక్షితంగా భూమిపైకి తీసుకువచ్చేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ మిషన్ చేపట్టనున్నారు. 30 టన్నుల బరువైన పేలోడ్లను దిగువ భూకక్షలోకి తీసుకెళ్లే సామర్థ్యం కలిగిన నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికిల్‌ఎన్‌జీఎల్‌టీని అభివృద్ధి చేసేందుకు కూడా కేంద్ర కేబినెట్ పచ్చజెండా ఊపింది. అంతరిక్ష నౌకల అభివృద్ధి, ప్రయోగాలు అన్నీ ఇస్రో ఆధ్వర్యంలో జరుగుతాయి. పరిశ్రమలు, విద్యాసంస్థల భాగస్వామ్యంతో కేవలం 36 నెలల్లోనే ఈ మిషన్‌ను పూర్తి చేయాలని ఇస్రో భావిస్తోంది. అయితే ఈ సంక్లిష్టమైన సాంకేతికతలను పూర్తిగా దేశీయం అభివృద్ధి చేయాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది.

వీనస్ ఆర్బిటర్‌ను మిషన్‌కు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మిషన్ ద్వారా శుక్ర గ్రహాన్ని అధ్యయనం చేయనున్నారు. శుక్రుడి కక్ష్య, దాని ఉపరితలం, భూగర్భం, వాతావరణ ప్రక్రియలు, శుక్రుని వాతావరణంపై సూర్యుని ప్రభావాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేయడమే దీని లక్ష్యం. అందుకోసం ఒక డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ ఆధ్వర్యంలో ఒక స్పేస్‌క్రాఫ్ట్ ప్రయోగించనున్నారు. ఈ వీనస్ ఆర్బిటర్ మిషన్ కోసం కేబినెట్ రూ.1,236 కోట్లు కేటాయించింది. అందులో రూ.824 కోట్లతో స్పేస్‌క్రాఫ్ట్ అభివృద్ధి చేయనుంది ఇస్రో.

## కుమారి ఆంటీకి సీఎం సన్మానం

ఆంటీ గురించి ఆమె చేసే పనుల గురించి జనాలకు ప్రస్తుతం ఒక క్యూరియాసిటీ ఉంటుంది. తాజాగా కుమారి ఆంటీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి తనలోనూ మానవత్వం ఉందని నిరూపించుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్‌తో పాటు చాలా జిల్లాలు ముంపునకు గురయ్యాయి. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులు కాగా, వేల ఎకరాల పంట నీట మునిగింది. వారందరినీ ఆదుకోవడానికి సినీ, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు, పలు కార్పొరేట్ సంస్థలు ముందుకు వచ్చాయి. ఎవరికి వారు తోచిన సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించారు. ఇప్పటికీ చాలా మంది వరద బాధితుల కోసం తాము సైతం అంటూ స్పందిస్తున్నారు. ఇక ఇదే క్రమంలో కుమారి ఆంటీ కూడా వరద బాధితులకు సహాయం అందించడానికి నేను సైతం అంటూ ముందుకు వచ్చారు. ఈ క్రమంలోనే కుమారి ఆంటీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో నేడు కలిసి వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ 50 వేల రూపాయలను విరాళంగా అందించారు. వరద బాధితుల కోసం కుమారి ఆంటీ అందించిన సహాయానికి సీఎం రేవంత్ రెడ్డి ఆమెను అభినందించారు. ఆమెను శాలువా కప్పి సన్మానించారు. వరద బాధితుల కోసం ఆమె చూపిన ఔదార్యాన్ని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కుమారి ఆంటీ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చేసిన వరద సాయంపై నెటిజెన్లు స్పందిస్తున్నారు. మానవత్వంతో కుమారి ఆంటీ స్పందించిన తీరుకు ఆమెను మెచ్చుకుంటున్నారు. సాయం చెయ్యాలంటే డబ్బు కాదు కావాల్సింది మంచి మనసు అని కుమారి ఆంటీకి కితాబిస్తున్నారు.

## జమిలికి రెడీ..

మొదటిపేజీతరువాయి

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ సిఫారసు చేసింది. ఈ సిఫారసులను అమలు చేసే విషయాన్ని పరిశీలించేందుకు ఓ గ్రూపును ఏర్పాటు చేయాలని కూడా ఆ కమిటీ సూచించింది. జమిలి ఎన్నికల నిర్వహణకు రాజ్యాంగ సవరణ అవసరమవుతుంది. ఇందుకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందాలంటే పార్లమెంటు ఉభయ సభల్లో హాజరైన సభ్యుల్లో మూడింట రెండొంతుల మంది సభ్యుల మద్దతు తప్పనిసరి. పార్లమెంటు, శాసన సభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన ఈ రాజ్యాంగ సవరణను పార్లమెంటు ఆమోదించాక ఇక రాష్ట్రాల ఆమోదం అవసరం ఉండదు. కానీ, జమిలి ఎన్నికలు జరిగిన 100 రోజుల తర్వాత దేశ వ్యాపితంగా ఒకేసారి నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన రాజ్యాంగ సవరణను మాత్రం సగానికి పైగా రాష్ట్రాల శాసనసభల ఆమోదం అవసరమవుతుంది. లోక్‌సభ ఎన్నికల్లో కేవలం 240 స్థానాలు మాత్రమే గెలుచుకున్న బీజేపీ మెజారిటీ కోసం మిత్రపక్షాలైన జేడీయూ, టీడీపీ, లోక్ జనశక్తి పార్టీల మద్దతుపై ఆధారపడాల్సి వచ్చింది. కాగా జమిలి ఎన్నికలకు ఈ పార్టీలు మద్దతు ఇస్తాయా లేదా అనే అనుమానాలు తలెత్తుతుండగా.. ఈ మూడు పార్టీలు జమిలి ఎన్నికల ప్రతిపాదనను సమర్థించాయని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. 2029లో జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే దీనికి చట్ట సభల ఆమోద ప్రక్రియ ఇప్పటి నుంచే ప్రారంభించాల్సి ఉంటుంది. లోక్‌సభ, శాసనసభల పదవీకాలంపై రాజ్యాంగ నిబంధనలను పార్లమెంట్ సవరించిన తర్వాత అనేక రాష్ట్ర ప్రభుత్వాలు 2029లో అంటే ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేసుకోవడానికి ముందే రద్దవుతాయి. జమిలి ఎన్నికలకు సిద్ధమా కాదా అనేది తేల్చుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వమేనని కోవింద్ కమిటీ తెలిపింది.

**వీటి పదవీకాలం ఏడాదే**

గత సంవత్సరం పది రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయి. వీటికి 2028లో మళ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే అప్పుడు ఏర్పడే ప్రభుత్వాలు ఒక సంవత్సరమో లేదా అంతకంటే తక్కువ సమయమో మాత్రమే అధికారంలో ఉంటాయి. హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరం, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఈ పరిస్థితి ఉంటుంది.

**కమిటీ ఏం చెప్పింది?**

లోక్‌సభ పదవీకాలానికి సంబంధించిన ఆర్టికల్ 83, శాసనసభల పదవీకాలానికి సంబంధించిన ఆర్టికల్ 172ను సవరించాల్సి ఉంటుందని కోవింద్ కమిటీ సూచించింది. సవరణలకు ముందు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ అవుతుంది. సవరణలకు పార్లమెంట్ ఆమోదం లభించకపోతే నోటిఫికేషన్ చెల్లదు. ఒకవేళ జమిలి ఎన్నికలకు ముందే లోక్‌సభ కానీ, ఏదైనా రాష్ట్ర శాసనసభ కానీ రద్దయితే తాజాగా ఎన్నికలు జరపాలని కమిటీ సిఫార్సు చేసింది. అవి మధ్యంతర ఎన్నికలు అవుతాయి. మిగిలిన పదవీకాలానికి మాత్రమే కొత్త ప్రభుత్వాలు అధికారంలో ఉంటాయి.

ప్రతిఘటన తప్పదు

ప్రస్తుత లోక్‌సభ, రాజ్యసభలో అధికార, ప్రతిపక్ష కూటముల సంఖ్యాబలాన్ని బట్టి చూస్తే రాజ్యాంగ సవరణలకు ఆమోదం పొందే విషయంలో మోడీ ప్రభుత్వం గట్టి ప్రతిఘటననే ఎదుర్కోవాల్సి ఉంటుంది.





## అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధిపై సీఎంతో ఎమ్మెల్యే వంశీకృష్ణ

**వారధి న్యూస్, నాగర్కర్నూల్ బ్యూరో:** నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గంలో చేపట్టవలసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ బుధవారం కలిసి నియోజకవర్గంలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి చర్చించి వినతి పత్రాన్ని అందజేశారు. అచ్చంపేట నియోజకవర్గం గత 10 బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి నోచుకోకుండా అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో నియోజకవర్గానికి చెందిన సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులకును త్వరితగతిన పూర్తిచేసే నియోజకవర్గం లో అభివృద్ధి చేసేందుకు నిధులను కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు తన వంతుగా సహకారం అందిస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటి సారి సీఎం రేవంత్ రెడ్డిని వంశీకృష్ణ కలిసి నియోజకవర్గం అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వంశీకృష్ణ అందజేసిన వినతిపత్రం పై సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడం పట్ల నియోజకవర్గం అని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని నియోజకవర్గం ప్రజలు ఆశాభావంతో ఉన్నారు.




## నాగర్ కర్నూల్ లో కీచక ఆర్ఎంపి వైద్యుడి లైంగిక వేధింపుల బాగోతం

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** నీ భర్త వల్ల పిల్లలు పుట్టరు నా దగ్గరికి రా అని తల్లి ముందేని సిగ్గుగా మాట్లాడి లైంగికంగా వేధించాడు ఒక కామాంధుడైన ఆర్ఎంపి వైద్యుడి బాగోత మీది వివరాల్లోకి వెళితే నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆసుపత్రికి ఎదురుగా మినీ ట్యాంక్ బండ్ రోడ్డులో ని న్యూ లైఫ్ ఆసుపత్రి ఆర్ఎంపి వైద్యుడు సమీర్ వద్దకు తాడూరు మండలం యత్మాతాపురం గ్రామానికి చెందిన ఒక మహిళ తల్లితో పాటు జ్వరం వస్తే చికిత్స కోసం వచ్చింది. చికిత్స చేస్తున్న తరుణంలో ఆర్ఎంపి వైద్యుడు సమీర్ ఎన్ని రోజుల నుంచి జ్వరం వస్తుందని చెబుతూ ఎంతమంది పిల్లలు అని అడిగాడు పిల్లలు లేరు అని సదరు మహిళా సమాధానం ఇవ్వడంతో ఎన్ని ఏళ్ళు అయింది పెళ్లి అయ్యి అని అడగడంతో ఆ మహిళ ఏడు సంవత్సరాలు అయిందని చెప్పింది. దీంతో ఆ మహిళా తల్లి ఉందన్న సోయిమర్చి ఒక మహిళ అని కూడా చూడకుండా నిర్లజ్జ గా మా స్నేహితులు వస్తారు వారితో స్నేహంగా ఉండండి మూడు నెలలలో మీకు పిల్లలు పుట్టిస్తానని చెప్పడంతో అక్కడే ఉన్న తల్లి సదరు ఆర్ఎంపీని గట్టిగా నిలదీసి కొట్టేంత పని చేసింది ఈ విషయం కుటుంబ సభ్యులకు చెప్పడంతో ఆ గ్రామ మాజీ సర్పంచ్ సహాయంతో గ్రామస్తులు ఆస్పత్రి వద్దకు రాకముందే అక్కడి నుంచి ఆర్.ఎం.పి వైద్యుడు పలయనం చిత్తగించాడు. అతని కోసం గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఎదురుచూసిన రాకపోవడంతో విషయం పాత్రికేయులకు తెలియడంతో అక్కడికి చేరుకున్నారు. అక్కడికి వెళ్లి ఆమెతో జరిగిన విషయం తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా సదరు ఆర్ఎంపి వైద్యుడు గతంలో అనేక వివాదాలలో ఆరితేరాదని ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నాయకులతో అంట కాగుతూ తన ఆసుపత్రిని నడుపుకుంటూ చిన్నాచితకా వైద్యులను ఆ పరిసరాలలో లేకుండా నానా రకాలుగా ఇబ్బందులు పెట్టి పారిపోయేలా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇతనికి గత ప్రభుత్వంలో కొందరి అండదండలు ఉండడంతో ఇతను ఆడింది ఆట పాడింది పాటగా సాగుతోందని ఆరోపణలు ఉన్నాయి.. ఒక ఎంబిబిఎస్ డాక్టర్ ఒక ఎంబిబిఎస్ డాక్టర్ పేరుతో ఆసుపత్రిలో పెట్టుకొని అనుమతులు పొంది వైద్యం మాత్రం ఆర్ఎంపి సమీర్ మాత్రమే చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులనే నానా రకాలుగా ఇబ్బందులు పెడితే అప్పట్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐఎంఏ )వారు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. జరిగిన విషయం తెలుసుకున్న కొందరు ఒక మాజీ సర్పంచ్, మరి కొంతమందిని సంప్రదిస్తూ బేర సారాలకు దిగుతున్నట్లు తెలిసింది. ఇతనిపై అతని ఫామ్ హౌస్ లో కిడ్నీ సంబంధిత వ్యాధులకు ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ సంపాదనకు అలవాటు పడిన సదరు ఆర్.ఎం.పి వైద్యుడు రాజకీయ నాయకుల అండదండలతో తాను ఏమి చేసినా చెల్లుతుందనే విధంగా వ్యవహరిస్తున్నాడనే విమర్శలు ఉన్నాయి. గతంలో కూడా ఇతని ఆసుపత్రిలో పనిచేసిన మహిళలుతో, ఆసుపత్రికి వచ్చిన మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తాడు అన్న విమర్శలు ఉన్నాయి. ఇతని ఆసుపత్రికి ఒంటరిగా మహిళలను పంపాలి అంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి అని ప్రజలు పట్టణ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇంత జరుగుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చీమకుట్టినట్లు కూడా లేకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పోలీసులు ఇతనిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మహిళల పట్ల అగౌరంగ ప్రవర్తిస్తూ ఉన్న ఆర్ఎంపి డాక్టర్ పై పోక్సో లాంటి కఠినమైన కేసులు పెట్టి చట్టపరంగా శిక్షించాలని పలు ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు పోలీసులు రంగ ప్రవేశం చేసి విచారణ జరుగుతున్నట్లు సమాచారం.

## జానీ మాస్టర్ లవ్ జీహాద్ కేసు..

మొదటిపేజీతరువాయి

ఖండిస్తోందని ఆమె అన్నారు. ఇది లవ్ జిహాద్ కేసు, ఒక హిందూ అమ్మాయిని ట్రాప్ చేసినట్లు స్పష్టంగా ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసినప్పటికీ కేసును నీరుగార్చేందుకు నిందితుడిపై పనికిరాని కేసులు పెట్టడం ఏంటి..? అని ఆమె ప్రశ్నించారు. ఇంత వరకు నిందితుడిని అరెస్టు చేయకపోవడం దుర్మార్గం అని పేర్కొన్న శిల్పా రెడ్డి ఈ ఘటనకు కొందరు సినీ ఇండస్ట్రీ పెద్దల అండదండలు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఘటనలను తేలికగా తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం అని పేర్కొన్న ఆమె అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై వేధింపులకు, లవ్ జిహాదీ చర్యలకు పాల్పడిన షేక్ జానీపై గతంలోనూ నేరచరిత్ర ఉందని, 2015లో ఓ కాలేజీలో మహిళపై దాడి కేసులో 2019లో మేడ్చల్ కోర్టు ఆరునెలల పాటు జైలుశిక్ష విధించినట్లు స్వయంగా పోలీసులే వెల్లడించారని గుర్తు చేశారు.

**జానీ మాస్టర్‌పై పోక్సో కేసు..**

జానీ మాస్టర్ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. తాజాగా ఈ కేసులో మరో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. జానీమాస్టర్‌పై నార్సింగి పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ప్రస్తుతం అతను జమ్ము కశ్మీర్‌లోని లడఖ్‌లో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే అతని కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. జానీమాస్టర్ కోసం ప్రత్యేక బృందం లడఖ్ బయలుదేరినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## కేటీఆర్ కుట్రలు మానుకో

మొదటిపేజీతరువాయి

ఆసుపత్రిపై బురద జల్లడం ద్వారా అక్కడికి వైద్యం కోసం వచ్చే నిరుపేదల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడం బాధాకరమన్నారు. గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ ఆసుపత్రులను పదేళ్ల పాటు బీఆర్ఎస్ భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. ఇప్పుడు ప్రతిపక్షంలోనూ అదే తరహా కుట్రలు సరికాదన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిన వైద్య వ్యవస్థను తాము గాడిన పెడుతున్నామన్నారు. అన్ని సౌకర్యాలు కల్పించే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ కుట్ర మాటలు నమ్మవద్దని, ధైర్యంగా ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలని ప్రజలకు సూచించారు.

## పెట్టుబడులకు.. తెలంగాణ బెస్ట్

మొదటిపేజీతరువాయి

సీఎం అన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే.. నూతన ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకొచ్చామని పేర్కొన్నారు.

**యువతకు స్కిల్ శిక్షణ..**

పరిశ్రమల కోసమే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. స్కిల్ యూనివర్సిటీలో పరిశ్రమలకు ఉపయోగపడే వివిధ కోర్సులు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. తద్వారా గ్రామాల్లో ఉండే యువతకు ఉపాధి దొరుకుతుందని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం లక్ష మంది ఇంజనీర్లు బయటకు వస్తున్నారని.. వాళ్లందరికీ ప్రత్యేక శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు ఉపయోగపడేలా తీర్చిదిద్ది.. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పుకొచ్చారు.

**వ్యవసాయం దండుగ కాదు పండుగ..**

తెలంగాణలో వ్యవసాయ పురోగతి సాధించేలా చర్యలు చేపట్టినట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వ్యవసాయం దండుగ కాదు.. పండుగ అనేదే కాంగ్రెస్ ప్రభుత్వ విధామని చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. రైతులకు రూ. 2 లక్షల మేరు రుణాలు మాఫీ చేశామని తెలిపారు. కుటుంబంలో కొందరు వ్యవసాయం మీద ఆధారపడితే.. మిగితావాళ్లు విభిన్న రంగాల్లో ఎదగాలని యువతకు రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టే పరిశ్రమల అభివృద్ధికి తమ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పరిశ్రమలకు అవసరమైన భూమి, నీరు, ఆర్థిక సాయం అందిస్తామన్నారు.

**పర్యాటక కేంద్రంగా మూసీ..**

మూసీ నది వీక్షణకు పర్యాటకులు ఇతర దేశాల నుంచి వచ్చేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. దళితులు, గిరిజనులు, మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బాగుపడినట్లు అని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను కూడా ఎంతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఎంఎస్ఎంఈలు అభివృద్ధి చెందడం ద్వారానే రాష్ట్రాలు వృద్ధి చెందుతాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ధనిక రాష్ట్రాల్లో తెలంగాణ నెంబర్ 2

మొదటిపేజీతరువాయి

సాధించి దక్షిణ భారతదేశ సామర్థ్యాన్ని చాటాయి. 1991 నాటికి తలసరి ఆదాయంలో జాతీయ సగటు కంటే దక్షిణాది రాష్ట్రాల సగటు చాలా తక్కువగా ఉండేది. కానీ ఇప్పుడు ఏకంగా మూడు రాష్ట్రాలు ధనిక రాష్ట్రాలుగా నిలిచాయి. ఆ దశాబ్దం ప్రారంభంలో చేపట్టిన ఆర్థిక సరళీకృత విధానాలను దక్షిణాది రాష్ట్రాలను అందిపుచ్చుకుని శరవేగంగా దూసుకెళ్లాయి. ఫలితంగా ఒకప్పుడు వెనుకబాటుతనంలో మగ్గిపోయిన రాష్ట్రాలు 23 దశాబ్దాల్లో అనూహ్య పురోగతి సాధించాయి. దక్షిణాదిలో ఉన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలన్నీ తలసరి ఆదాయం ప్రకారం ధనిక రాష్ట్రాలుగా లేకపోవచ్చు. కానీ ప్రైమ్ మినిస్టర్స్ ఎకనామిక్ అడ్వైజరీ కౌన్సిల్ (పీఎంఈఏసీ) ప్రకారం మాత్రం ఈ ఐదు రాష్ట్రాలు ధనిక రాష్ట్రాలే. దేశ జీడీపీలో ఈ 5 రాష్ట్రాల వాటా మార్చి, 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 30% గా నమోదైంది. దక్షిణాదికి ఆనుకుని ఉన్న మధ్య, పశ్చిమ రాష్ట్రం మహారాష్ట్ర ఇప్పటికీ అత్యధిక జీడీపీ అందిస్తున్న రాష్ట్రంగా నిలిచినప్పటికీ.. గత దశాబ్దన్నర కాలంగా 15% వాటా కలిగిన ఈ రాష్ట్రం ఇప్పుడు 13.3%కు పరిమితమైంది. దేశ ఆర్థిక రాజధానిగా వెలుగొందుతున్న ముంబై మహానగరమే అత్యధిక జీడీపీకి కారణం. అనేక కార్పొరేట్ సంస్థలు ముంబై కేంద్రంగా తమ వ్యాపార కార్యాకలాపాలు సాగిస్తున్నాయి. అయితే ఎంపీ స్థానాల ప్రకారం 2వ అతిపెద్ద రాష్ట్రంగా ఉన్న మహారాష్ట్ర, తలసరి ఆదాయం గణాంకాల్లో మాత్రం తొలి 5 స్థానాల్లో నిలవలేకపోయింది.

## తెలంగాణ టార్గెట్..వన్ ట్రిలియన్ ఎకానమీ

మొదటిపేజీతరువాయి

మాదాపూర్‌లో జరిగిన ఎంఎస్ఎంఈ పాలసీ విడుదల కార్యక్రమంలో మాట్లాడిన శ్రీధర్ బాబు.. మన రాష్ట్రం వన్ ట్రిలియన్ ఎకానమీ చేరుకోవాలని సీఎం సంకల్పించారని చెప్పారు. ఎక్కువ స్థాయిలో ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈలు అని వీటిని కాపాడుకోవాలని మా నాయకుడు రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారన్నారు. రాబోయే రోజుల్లో ఎంఎస్ఎంఈ అభివృద్ధిలో ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్నారు. పెద్ద పరిశ్రమలే కాదు, చిన్న మధ్యతరహా పరిశ్రమలు అభివృద్ధి చెందాలన్నారు. పరిశ్రమల సంఘాలతో విస్తృతంగా సంప్రదింపులు జరిపిన తర్వాతే నూతన పాలసీని తీసుకువచ్చామన్నారు.

## బెంగాల్ రేప్ కేసులో కీలక ఆధారాలు నాశనం

మొదటిపేజీతరువాయి

దుస్తులను ఘటన జరిగిన 2 రోజుల తర్వాత స్వాధీనం చేసుకున్నారని ఆరోపించింది. దీంతో ఆధారాల సేకరణ కష్టంగా మారిందని స్పష్టం చేసింది.

**కీలక ఆధారాలు నాశనం!**

ఆర్జీకర్ వైద్యకళాశాలకు చెందిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసును విచారిస్తున్న సీబీఐ పలు కీలక విషయాలను వెల్లడించింది. నిందితుడు సంజయ్ రాయ్‌కు చెందిన దుస్తులను స్వాధీనం చేసుకోవడంలో కోల్‌కతా పోలీసులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించింది. హత్యాచారంలో నిందితుడి ప్రమేయం ఉందని తెలిసినా, అతనికి సంబంధించిన దుస్తులు, వస్తువులను ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత స్వాధీనం చేసుకున్నారని తెలిపింది. ఘటన జరిగిన రోజే దుస్తులు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకొని ఉంటే బలమైన సాక్ష్యాధారాలు దొరికే అవకాశం ఉండేదని పేర్కొంది. అప్పుడు కేసులో కొంత వరకు పురోగతి కనిపించేదని వెల్లడించింది. ఆర్జీ కర్ వైద్యకళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్ఓ అభిజిత్ మోండల్‌లు సాక్ష్యాలను చెరిపివేసేందుకు ప్రయత్నించారని సీబీఐ అధికారులు ఆరోపిస్తున్నారు. సందీప్ ఘోష్, అభిజిత్ మోండల్‌లకు నిందితుడితో సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో సీబీఐ విచారణ చేస్తోంది.తాలా పోలీసు స్టేషన్, నేరం జరిగిన ప్రదేశం, ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలోని సీసీటీవీ కెమెరాలను సీబీఐ పరిశీలిస్తోందని ఓ అధికారి తెలిపారు. నిందితుడికి, ఇద్దర సహ నిందితుల మధ్య ఫోన్ కాల్స్ ఏమైనా జరిగియా? అనే కోణంలోనూ విచారణ జరుగుతోందని ఆయన వెల్లడించారు. బాధితురాలి మృతదేహానికి శవపరీక్ష పూర్తి అవ్వగానే తాలా పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్ఓ అభిజిత్ మోండల్ హడావుడిగా అంత్యక్రియలు జరిపించారని చెప్పారు. మరోసారి శవపరీక్ష నిర్వహించాలని బాధితురాలి తల్లిదండ్రులు కోరినా పట్టించుకోలేదని తెలిపారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com






# జీవో 33 ను రద్దు చేయాలి

- ఏబీవీపీ

**వారధి న్యూస్, వనపర్తి టౌన్ :**అఖిల భారత విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం మెడికల్ అడ్మిషన్లలో స్థానికతను నిర్ధారిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఇచ్చిన జీవో 33 మెడికల్ విద్యార్థుల భవిష్యత్తు పట్ల శాపంగా మారనుందని ఏబీవీపీ వనపర్తి నగర కార్యదర్శి జ్ఞానేశ్వర్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులు వైద్య విద్యని అభ్యసించి వైద్యరంగంలో సమాజానికి సేవలు అందించాలనుకునే మెడికల్ విద్యార్థులకు స్థానికత నిర్ధారణ ప్రక్రియలో చేసినటువంటి మార్పు కారణంగా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని,స్వరాష్ట్రంలోని విద్యార్థులే స్థానికేతరులుగా మారే దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. 1979లో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం విద్య, ఉద్యోగాల విషయంలో 646 జీవో విడుదల చేసిందని దాని ప్రకారం తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో 85 శాతం సీట్లు స్థానికతగా, 15 శాతం ఓపెన్ క్యాటగిరీగా పేర్కొన్నారు. 2014 రాష్ట్ర విభజన చట్టంలో సంవత్సరాల పాటు విద్యాలయాల ప్రవేశాల్లో ఇదే నిబంధనను అమలు చేయాలని స్పష్టం చేసిన కారణంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మెడికల్ అడ్మిషన్లకు సంబంధించి 2017లో అదే జీవో ప్రకారం కొనసాగించింది. ఆ ప్రక్రియ ఈ 2024 జూన్ 2 వరకు మాత్రమే వర్తించగా ఈ ఏడాది మెడికల్ అడ్మిషన్లలో స్థానికతను నిర్ధారిస్తూ ఇచ్చిన జీవో 33 విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం 1979, 2017లో జారీ చేసిన ఉత్తర్వుల్లో రెండు అంశాలను మాత్రమే కొత్త జీవోలో పొందు పరిచి దాన్నే స్థానికతగా పేర్కొడం అనేది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీయడమే అన్నారు.గతంలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఏడు సంవత్సరాలలో నాలుగు సంవత్సరాలు ఇక్కడ చదివితే స్థానికులు గా పరిగణించేవారు.ఇప్పుడు ప్రభుత్వం ఆ ప్రక్రియను పక్కన పెట్టి నీట్ పరీక్ష రాయడానికి ముందు నాలుగు సంవత్సరాలు ఈ ప్రాంతంలో చదివితేనే స్థానికతగా పరిగణిస్తామని జీవో 33 లో పేర్కొనడం జరిగింది.ఈ విధానం ద్వారా స్థానికులే స్థానికేతరులుగా మారి విద్యార్థులు నష్టపోతారని,ఇక్కడ పదవ తరగతి పూర్తి అయిన తర్వాత ఇంటర్మీడియట్ కోసం ఎంతోమంది విద్యార్థులు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర బార్డర్ ప్రాంతంలో ఉండే విద్యార్థులు వారికి ఉన్న వెసులుబాటు మరియు తదితర కారణాలవల్ల పక్క రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి తిరిగి మన ప్రాంతానికి వచ్చి వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థు మెడికల్ అడ్మిషన్ కేటాయింపు ప్రక్రియలో ఈ జీవో ద్వారా స్థానికతను కోల్పోతారని,స్వరాష్ట్రంలోని విద్యార్థులు అవకాశాలు తగ్గుతాయి అన్నారు.ప్రభుత్వం ఇవేవీ ఆలోచించకుండా విద్యార్థుల భవిష్యత్తులతో చెలగాటం ఆడుతూ స్వరాష్ట్ర విద్యార్థులకి అన్యాయం చేసే విధంగా వారి యొక్క నిర్ణయ ప్రక్రియ ఉండడం సరికాదని మండిపడ్డారు.ఇప్పటికైనా పునరాలోచన చేసి గత ప్రక్రియనే కొనసాగించి స్వరాష్ట్రంలోని విద్యార్థులకు న్యాయం చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి వినయ్, నగర కార్యవర్గ సభ్యుడు అశ్వంత్,గణేష్ మరియు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి
- తున్వీందర్ సింగ్ వ్యాఖ్యలు: రాహుల్ గాంధీపై మాట్లాడటంపై తీవ్ర ఆగ్రహం

**వారధి న్యూస్, వనపర్తి:** భారత ప్రధానమంత్రి అభ్యర్థి, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై బీజేపీ నాయకుడు, ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే తన్వీందర్ సింగ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తీవ్రంగా స్పందించారు.బుధవారం ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి తన్వీందర్ సింగ్ దిష్టిబొమ్మను దహనం చేసిన కార్యక్రమంలో మేఘారెడ్డి పాల్గొన్నారు. రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, "తన్వీందర్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం," అని మేఘారెడ్డి పేర్కొన్నారు.బీజేపీ ప్రభుత్వం ఈ అంశంపై ఇప్పటి వరకు స్పందించకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే మండిపడ్డారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు సహాయం

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి జిల్లా కేంద్రంలో, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి ఈ సహాయాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని 16 మంది బాధిత కుటుంబాలకు మొత్తం ₹4,84,000/ విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయబడ్డాయి.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు గంధం రాజశేఖర్, వనపర్తి మండల అధ్యక్షుడు రవి కిరణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబిసి పట్టణ అధ్యక్షుడు బొంబాయి మన్నెంకొండ, శశాంక్ సాగర్, అస్లాం, జాంగిర్, బషీర్, ముఖిద్, ఆవుల రాజు, జి అనిల్ తదితరులు పాల్గొన్నారు

# కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

- వైద్యుల గైర్హాజరుపై ఆగ్రహం
- సమయ పాలన పాటించాలని ఆదేశం



**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:**కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దవాఖానలో సూపరిన్టెండెంట్, డాక్టర్లు డ్యూటీకి రాలేదని గుర్తించిన మంత్రి జూపల్లి, వారి గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. షో కాజ్ నోటీసులు జారీ చేసి వారి నుంచి వివరణ తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ స్వరాజ్యలక్ష్మిని మంత్రి ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తుంటే వైద్యులు, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించడం సమంజసమేనా అని ప్రశ్నించారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు పేషెంట్లతో మంత్రి జూపల్లి మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. డాక్టర్లు, నర్సులు సరియైన సమయానికి రావటం లేదని, తమ పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని మంత్రికి వివరించారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ.. రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందజేసే బాధ్యత మనపై ఉందని డాక్టర్లు, నర్సులతో అన్నారు. అనంతరం దవాఖానలోని పలు విభాగాలను పరిశీలించారు. దవాఖానకు వస్తున్న పేషెంట్లు వివిధ విభాగాలను తెలిగ్గా గుర్తించేలా సైన్‌బోర్డులు పెట్టాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. త్వరలో ఆసుపత్రి అభివృద్ధిపై కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ. 25 లక్షలు కేటాయించనున్నట్లు మంత్రి వెల్లడించారు.



# పెబ్బేరులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం


- వెంటనే రాహుల్ గాంధీ కి క్షమాపణ చెప్పాలి*
- ఎంఎల్ఏ సంజయ్ గైక్వాడ్ పై చర్యలు తీసుకోవాలి.
- కాంగ్రెస్ నాయకుల డిమాండ్.

**వారధి న్యూస్ పెబ్బేరు:** పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత,ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీపై చేసిన బిజెపి చెందిన ఎంఎల్ఏ సంజయ్ గైక్వాడ్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు *కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వారు
శుబాష్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. సంధర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్యేలు, శివసేన షిండే వర్గానికి చెందిన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ దేశంలో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ కు ఆదరణ చూడలేకనే బిజెపి దాని అనుబంధం పార్టీలు చిల్లర రాజకీయాలు చేస్తూ అణిచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు, వారి త్యాగాల పునాదితో ఏర్పాటున కాంగ్రెస్ పార్టీ దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ పై చంపుతానంటూ బహిరంగంగా ప్రకటిస్తుంటే కేంద్ర ప్రభుత్వ మాత్రం ప్రేక్షకపాత్ర వహిస్తుందనీ దేశంలో శాంతి భద్రతలనూ గాలికి వదిలేసినట్టు అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యేల పై అనర్హత వేటువేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, దయాకర్ రెడ్డి, సత్యనారాయణ, సహదేవుడు, సత్యనారాయణ, ఎస్సీ సెల్ నాయకులు సర్వేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి,వల్లపు రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి, గౌని యుగేందర్ రెడ్డి ,రెడ్డి నరేందర్, సత్యనారాయణ రెడ్డి, రంగన్న యాదవ్,వల్లపురెడ్డి రణధీర్ రెడ్డి, భగవంతు, జనపల్లి మాధవరెడ్డి, అల్వాల సాయి తేజ గౌడ్,పాతపల్లి చంద్రశేఖర్, వినయ్,భరత్ కుమార్,ఆశన్న నాయుడు , బాల గౌడ్ రామానుగౌడ్, చిన్న నాయుడు, గంధ అంజి, గంధం సాయిప్రసాద్, గుమ్మడం కృష్ణయ్య రాజ గౌడు, ఈశ్వర్ రెడ్డి, శివ సాయి, బాలకృష్ణ, బీచుపల్లి గౌడ్, శ్రీనివాస్ యాదవ్, కంచిరావుపల్లి మాజీ ఉప సర్పంచ్ భాస్కర్,కాటమోని వెంకటన్న గౌడ్, శ్యాంసుందర్ గౌడ్,వద్దె అంజి, నిలవ రెడ్డి, సిద్ధి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఖిల్లా ఘణపురం రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

**వారధి న్యూస్, ఖిల్లా ఘణపురం:** వనపర్తి నుంచి ఖిల్లా ఘణపురం మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి సోలిపురం నుండి ఖిల్లా ఘణపురం వరకు 10 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. భవనాల శాఖ నిధులతో రూ. 6 కోట్లు 60 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ బీటి రహదారి నిర్మాణానికి బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు.ప్రస్తుతం శిధిలావస్థలో ఉన్న ఈ రహదారి పై ప్రయాణం మండల ప్రజలకు చాలా ఇబ్బందిగా మారిందని, ఈ రోడ్డు మరమ్మతుల కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. రహదారి పూర్తి అయితే వనపర్తి, మహబూబ్నగర్ మధ్య ప్రయాణించే ప్రయాణికులకు చాలా సౌకర్యంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కే. వెంకటయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, రోడ్లు భవనాల శాఖ అధికారులు దేశ్యనాయక్, సీతారామస్వామి, రాకేష్, అలాగే గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాగర్ కర్నూలు జిల్లా లో రోడ్డు ప్రమాదం

- అమ్రాబాద్ నల్లమల లో రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి
- మరో ఇద్దరికి గాయాలు

**వారధి న్యూస్, నాగర్ కర్నూలు బ్యూరో:**జిల్లాలోని అమ్రాబాద్ మండలం మన్ననూరుశ్రీశైలం ఘాట్ రోడ్డులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా, ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కొర్ర గణేష్, కొర్ర సంతోష్, కొర్ర కుమార్ లు శ్రీశైలం వెళ్లి తిరిగి బైక్ (టిఎస్ 31 జి 4645) పై వస్తున్న క్రమంలో, అమ్రాబాద్ మండలం మన్ననూరు దూర్వాసుల చెరువు సమీపంలో ఎదురుగా వస్తున్న కారు టిజి 13 5178 ఎదురెదురుగా ఢీ కొట్టాయి. దీంతో బైక్ పై ఉన్న గణేష్ (25) అక్కడికక్కడే మృతి చెందగా, సంతోష్, కుమార్ లకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు, 108 సహాయంతో క్షతగాత్రులను అచ్చంపేట ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# డిప్లమో ఆఫ్ ఎడ్యుకేషన్ పరీక్ష కేంద్ర పరిశీలన



**వారధి న్యూస్, వనపర్తి:**వనపర్తి జిల్లా కేంద్రంలో ఈ నెల 18 నుండి 24 వరకు షెడ్యూల్ చేసిన డిప్లమో ఆఫ్ ఎడ్యుకేషన్ (డీ ఎడ్) రెండవ సంవత్సరం పరీక్షల కోసం లిటిల్ బర్డ్ హై స్కూల్ పరీక్షా కేంద్రాన్ని అధికారులు సందర్శించారు. పరీక్షా కేంద్రంలో అన్ని వసతులను పరిశీలించి, విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయో లేదో పరిశీలించారు.ఈ సందర్శనలో చీప్ సూపర్డెంట్ శంకరయ్య, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ దక్షిణామూర్తి, సీసీ బాల నాగయ్య, ఏసీజీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాత్రికేయుని

# పరామర్శించిన చిన్నారెడ్డి

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న పాత్రికేయుడు దినేష్‌ను బుధవారం సుధా నర్సింగ్ ఆసుపత్రిలో రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి పరామర్శించారు.దినేష్ పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస రెడ్డితో మాట్లాడి దినేష్ ఆరోగ్యంపై వివరాలు తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించేందుకు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్శనలో చిన్నారెడ్డి వెంట వనపర్తి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి నిరంజన్ బాబా, ఇతర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# అంతర్జాతీయ ఫెన్సింగ్ పోటీల్లో షేక్ ఫాజియా ప్రతిభ



**వారధి న్యూస్, చండూరు:**బంగారిగడ్డ గ్రామానికి చెందిన షేక్ ఫాజియా, చిన్నతనంలో హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లో విద్యాభ్యాసం చేసిన ఆమె, ఈనెల 14, 15 తేదీల్లో న్యూఢిల్లీ లోని ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ ఫెన్సింగ్ పోటీల్లో భారతదేశం తరఫున పాల్గొని 24వ స్థానంలో నిలిచింది.ఫోయిల్ ఉమెన్స్ సాటిలైట్ టోర్నమెంట్ క్రీడల్లో పాల్గొంటూ, వరంగల్ సివిల్ కానిస్టేబుల్ గా శిక్షణ పొందుతున్న షేక్ ఫాజియా, తనకు అందిన సహకారానికి, ముఖ్యంగా పీటీసీ వరంగల్ ప్రిన్సిపాల్ పూజ ఇంజారపు మేడమ్ కు కృతజ్ఞతలు తెలిపింది. "వారి సహకారమే నాకు అంతర్జాతీయ స్థాయిలో పోటీలో పాల్గొనే అవకాశం కల్పించింది" అని ఆమె మీడియాతో పేర్కొంది.



## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంపై

# జిల్లా కలెక్టర్ శశాంక్ పరిశీలన

**వారధి న్యూస్, షాద్ నగర్:**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ బుధవారం షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు, నందిగామ, షాద్ నగర్ మున్సిపాలిటీలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్శనలో ఆయన మాట్లాడుతూ, అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, త్వరలోనే సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి చర్యలు చేపడతారని వివరించారు.మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కొన్ని ఇళ్ల పనులు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని త్వరలోనే పూర్తి చేసి, పెండింగ్ లో ఉన్న లబ్ధిదారుల జాబితాను రూపొందించి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో కొంత జాప్యం జరిగిన కారణంగా పంపిణీ ఆలస్యంగా జరుగుతోందని, ఆ సమస్యను తొలగించేందుకు సమగ్రమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇల్లు నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి, వాటిని ఉన్నతాధికారులకు అందజేసి, విధివిధానాలు ఖరారు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ఈ అంశంలో ఎంతో కృషి చేస్తున్నారని, వారికి అభినందనలు తెలిపి, సమీక్ష సమావేశంలో స్థానిక అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అసంపూర్తిగా ఉన్న ఇళ్ల పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. విద్యుత్తు, మంచినీరు, ఇతర మౌలిక సదుపాయాలపై కూడా వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ చీమ వెంకన్న, ఆర్డిఓ వెంకట మాధవరావు, తాసిల్దార్ పార్థసారథి, మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## అవినీతి అధికారి పై విచారణ జరపాలి: బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు

**వారధి న్యూస్, మహబూబ్ నగర్/నారాయణపేట:** నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న అవినీతి అధికారిపై వెంటనే విచారణ జరపాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ధరణి సమస్యలు పరిష్కరించడంలో కొన్ని అధికారుల అవినీతి ప్రమేయం ఉందని ఆరోపించారు. కలెక్టర్ కార్యాలయంలోని ఒక రెవెన్యూ ఉన్నతాధికారి నుండి ప్రజల సమస్యలను పరిష్కరించుకోవాలంటే ముడుపులు చెల్లించాల్సి వస్తుందని, ఇది సహించరాని విషయమని తెలిపారు."అధికారులు అవినీతి పాల్పడితే పేద ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుంది?" అంటూ ప్రశ్నించిన శ్రీనివాస్, తగిన ఆధారాలు అందిస్తే అధికారిపై చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. అలాగే, ప్రజల భూ సమస్యలు కాంగ్రెస్ పార్టీ పాలనలో కూడా పరిష్కారం కాలేదని విమర్శించారు. ధరణి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, రెవెన్యూ యంత్రాంగం ఏం చేస్తోందని మండిపడ్డారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ తక్షణమే విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
ఈ సమావేశంలో బీఎస్పీ పేట అసెంబ్లీ అధ్యక్షుడు హన్మంతు, సోషల్ మీడియా ఇంచార్జి అశోక్, బీఎస్పీ నాయకులు తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల దూప దీప నైవేద్య వేతనాలు పెంచాలి

- పి వి లక్ష్మీకాంతా చార్యులు



**వారధి న్యూస్, పెబ్బేరు:** తెలంగాణ రాష్ట్రంలో ఆలయాల అర్చకుల దూప దీప నైవేద్య వేతనాలను పెంచాలని వనపర్తి జిల్లా దూప దీప నైవేద్య అధ్యక్షుడు పి వి లక్ష్మీకాంతా చార్యులు బుధవారం డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 7000 మంది ధూపదీప నైవేద్య అర్చకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కనీస వేతనం కింద ₹12,000 ప్రకటించినా, ప్రస్తుత పరిస్థితుల్లో ఇది సరిపోవడం లేదని, అర్చకుల జీవితోపాధి కోసం ఈ వేతనాన్ని ₹28,000కు పెంచాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.ప్రతిరోజూ ఒక అర్చకుడి ఖర్చు కనీసం ₹1,000వుతోందని, కొబ్బరికాయ, అగరబత్తి, నూనె, కర్పూరం, పూలు, పండ్లు, నైవేద్యం వంటి వాటికి దాదాపు ₹200 ఖర్చవుతోందని వివరించారు. అర్చకుల ఆరోగ్య సమస్యల దృష్ట్యా హెల్త్ కార్డులు అందించడంతో పాటు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలనే డిమాండ్ చేశారు. ఇంకా, దేవాలయాలలో విఐపి దర్శనాలకు కార్డులు పొందడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.అర్చకులు ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీరి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పి వి లక్ష్మీకాంతా చార్యులు కోరారు.

## పేటలో ఘనంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలు



**వారధి న్యూస్, మహబూబ్ నగర్/నారాయణ పేట:** పేటలో ఘనంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలు నారాయణపేట జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జనం ఉత్సవాలు భక్తి పారవశ్యంతో అంబరాన్ని తాకాయి. భక్తులు జేజేలు పలుకుతూ గణపతిని ఘనంగా వీడ్కోలు చెప్పారు. నారాయణపేటలో ప్రసిద్ధిగాంచిన గణేష్ ఉత్సవాలకు తగ్గట్టుగానే, నిర్వాహకులు ఈ ఏడాది కూడా నిమజ్జన ఉత్సవాలను ప్రత్యేకంగా నిర్వహించారు.సోమవారం రాత్రి ప్రారంభమైన ఈ నిమజ్జన ఊరేగింపు మంగళవారం రాత్రి దాకా కొనసాగింది. 11 రోజుల పాటు ప్రతిష్ఠించిన వినాయకులను నిత్యం పూజలతో నిమజ్జనానికి తరలించారు. ఈ సారి మొత్తం 200కు పైగా చిన్న, పెద్ద వినాయకులను ప్రతిష్ఠించి పూజలు చేశారు. వినాయకులు అందరి మన్ననలు పొందేలా విశేష అలంకరణలతో ఊరేగింపులో పాల్గొన్నారు. సాంస్కృతిక, సామాజిక, హితిహాస, ప్రజల సమస్యలను ప్రతిబింబించే విధంగా వినాయకులను అలంకరించి ఊరేగింపు జరిగింది. గణేష్ మార్గ్ గుండా గణపతులను తరలిస్తూ, సెంటర్ చౌక్ వద్ద పట్టణ గణేష్ ఉత్సవ కమిటీ మరియు వి ఎచ్ పి నాయకులు పూజలు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమం పట్టణ శివారులోని కొండారెడ్డి చెరువులో జరిగింది.భక్తులకు వివిధ సంఘాలు అన్నదానం, పులిహోర పొట్లాలు, అల్పాహారం, తాగునీటి వసతిని ఏర్పాటు చేశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్పీ యోగేష్ గౌతం నేతృత్వంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. స్వయంగా ఎస్పీ బుల్లెట్ బండిపై తిరుగుతూ శాంతి భద్రతలను పర్యవేక్షించారు.ఈ ఉత్సవాలను ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, కే. రతంగ్ పాండురెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు, వి ఎచ్ పి, భజరంగ్ దళ్ నాయకులు దర్శించి పర్యవేక్షించారు.




## షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమైన ఫోటో స్టూడియోకు వనపర్తి పట్టణ అసోసియేషన్ సహకారం

**వారధి న్యూస్, వనపర్తి:** గత వారం రోజుల క్రితం వనపర్తి జిల్లా గోపాల్పేట మండల కేంద్రంలో ఉన్న ప్రసాద్ ఫోటో స్టూడియోలో షార్ట్ సర్క్యూట్ కారణంగా పెద్ద అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో రెండు ప్రింటర్లు, ఒక కెమెరా, లామినేషన్ మిషన్, ఎల్ఈడి మానిటర్ పూర్తిగా కాలిపోయాయి.ఈ పరిణామంపై వనపర్తి పట్టణ ఫోటో & వీడియోగ్రఫీ అసోసియేషన్ స్పందించి, వరప్రసాద్‌కు అండగా ఉంటామని ధైర్యాన్నిస్తూ యూనియన్ సభ్యులు ఎల్ఈడి మానిటర్ అందించారు. స్టూడియోకు ప్రభుత్వపు ఆదరణ అవసరమని పట్టణ అధ్యక్షుడు రాము తెలిపారు.పట్టణ అధ్యక్షుడు రాము, రాష్ట్ర ప్రభుత్వం పేద ఫోటోగ్రాఫర్లకు ఆర్థిక సహాయం అందించేందుకు, స్టూడియోలకు లక్ష లేదా రెండు లక్షల రూపాయల వరకు లోన్లు ఇస్తూ వారిని ఆదుకోవాలని, ఇది తెలంగాణ రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్లకు ఎంతో మేలు చేస్తుందని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు యాదగిరి, నిరంజన్, కోశాధికారులు బాలు, శ్రీనివాస్, మాజీ సెక్రటరీ చంద్రశేఖర్, సీనియర్ ఫోటోగ్రాఫర్ రఫీ, కుటుంబ భరోసా ఇంచార్జ్ సూరి, సహాయ కార్యదర్శి నజీర్, ఈశ్వర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్యామ్లాల్, ఫోటోగ్రాఫర్స్ వివిచారి, రాజు, రమేష్, రవి సాగర్, సుంకరి రాము, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులను భౌతికంగా, మానసికంగా దాడి చేస్తే పాఠశాల గుర్తింపును రద్దు చేస్తాం

- ప్రైవేటు పాఠశాలల్లో బోధించే ప్రతి ఉపాధ్యాయుడికి టెట్ తప్పనిసరిగా ఉండాలి
- పాఠశాలలో తరగతుల వారీగా ఫీజుల వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలి
- డిఇఓ గోవిందరాజులు

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను భౌతికంగా దండిస్తూ, మానసికంగా ఇబ్బందులను గురి చేస్తే పాఠశాలల గుర్తింపు లను రద్దు చేస్తామని నాగర్ కర్నూల్ డిఈఓ గోవిందరాజులు హెచ్చరించారు.బిజినపల్లి మండల కేంద్రంలోని మేధాన్స్ ప్రైవేట్ పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిపై పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, విద్యార్థి పై భౌతికంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచి, విద్యార్థి మానసిక క్షోభకు గురి చేసిన ఘటనపై పాఠశాల ఉపాధ్యాయులు, యాజమాన్యంపై డిఇఓ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రిన్సిపల్ ను విధుల నుండి తొలగించాలని సూచించారు.ప్రతి తరగతి గదిలోని విద్యార్థులతో డిఇఓ మాట్లాడి పాఠశాలలో ఉన్న సమస్యలు ఉపాధ్యాయుల బోధన, ఉపాధ్యాయులు మీపై ఏమైనా భౌతికంగా దాడి చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.ఆర్ జె డి కి నివేదించి పాఠశాలపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.
విద్య హక్కు చట్ట ప్రకారం ఏ ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాల తరగతి గదిలో బెత్తం పట్టడానికి వీలులేదని, విద్యార్థులను భౌతికంగా దాడులు చేయకూడదని తెలిపారు.విద్యార్థులు ఫీజులు కట్టడం లేదని, పరీక్షల సమయంలో హాల్ టికెట్లను ఇవ్వకుండా మానసిక ఇబ్బందులకు గురి చేయకూడదని, ప్రతి మూడు మాసాలకు ఒకసారి ఫీజులు చెల్లించే వెసులుబాటు విద్యార్థుల తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు.
విద్యార్థుల సమస్యలు ఏమైనా ఉంటే అటువంటి విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలలకు పిలిచి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆయన కోరారు.
ప్రైవేటు పాఠశాలలో తరగతుల వారీగా ఫీజుల వివరాలను డిస్ప్లే చేయాలని సూచించారు.
పాఠశాలలో బోధించే ప్రతి ఉపాధ్యాయుడికి తప్పనిసరిగా టేట్ ఉండాలని టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) లేకుంటే ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాబోధనకు అనర్హులని, అట్టివారితో బోధనలు కొనసాగించరాదని ఆదేశించారు. ప్రతి ఉపాధ్యాయుడి ఎలిజిబిలిటీ టెస్ట్ ధ్రువీకరణ పత్రాలను పాఠశాలలో అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రైవేటు పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడడంతో పాటుగా నాణ్యమైన విద్యను, మెరుగైన వసతులను అందించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలు కచ్చితమైన నిబంధనలు పాటించాలని అన్నారు.
ప్రతీ ప్రైవేటు పాఠశాలల్లో తప్పనిసరిగా యాజమాన్య బోర్డు, గవర్నింగ్ బాడీని నియమించుకోవాలన్నారు. ఈ బోర్డు సభ్యులు తప్పనిసరిగా నెలవారి సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. అదేవిధంగా విధిగా తల్లిదండ్రులతో ప్రతినెలా తప్పనిసరిగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు.
భద్రతా, ఆరోగ్య పరిశుభ్రతా కమిటీల ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు, ఇంటర్నెట్‌కు బానిసలు కాకుండా అవగాహన కల్పించాలన్నారు.
నియమ నిబంధనలకు లోబడి ఫీజులు ఉండాలని, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు విద్యార్థులు చెల్లించిన ఫీజుల నుంచి 15% పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేయాలని,
పాఠశాలకు ప్రహరీ గోడ ను నిర్మించాలని యాజమాన్యానికి డిఇఓ ఆదేశించారు.




## ముసాయిదా ఓటర్ జాబితాలపై అభ్యంతరాల దరఖాస్తు ప్రక్రియ

**వారధి న్యూస్, సూర్యాపేట:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం, ఈనెల 13న ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ జాబితాలపై అభ్యంతరాలు ఈనెల 21 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో, కలెక్టర్ గ్రామస్థాయిలో ముసాయిదా జాబితాలను స్థానిక గ్రామపంచాయతీ, మండల అభివృద్ధి కార్యాలయాల్లో ప్రదర్శించారని చెప్పారు. అభ్యంతరాలు ఉంటే, ఈనెల 21 లోగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని సూచించారు. అభ్యంతరాలను పరిశీలించి, ఈనెల 26 లోగా పరిష్కరించడమే జరుగుతుందని వివరించారు. తుది ఫోటో ఎలక్ట్రానిక్ జాబితా ఈనెల 28న ప్రదర్శించబడుతుంది.ప్రస్తుత జాబితా సాఫ్ట్ కాపీని రాజకీయ పార్టీలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాస్థాయి సమావేశం 18న, మండల స్థాయిలో 19న జరగనున్నట్లు చెప్పారు. ఇంటింటి సర్వే నిర్వహించి, మరణించిన వారి పేర్లు తొలగించి, అడ్రస్ మార్చాలన్న ఫామ్స్‌ను ఆన్లైన్‌లో పరిశీలించి సరిచేయాలని సూచించారు.బుధవారం వరకు 10,02,282 ఓటర్లలో 9,14,259 ఓటర్లను పరిశీలించి, 91.2% ఇంటింటి సర్వే పూర్తి అయినట్లు తెలిపారు. వివిధ ప్రాంతాలకు మార్పులు 2001, చనిపోయిన ఓటర్లు 4608, ఫోటో సరిగా లేకపోవడం 1539, డబుల్ ఓట్స్ 827 అని వివరించారు. జాబితాలో ఫోటో, అడ్రస్ వివరాలు క్రాస్ చెక్ చేసుకోవాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ వివి అప్పారావు, డిపిఓ నారాయణరెడ్డి, ఎలక్షన్ సూపర్డెంట్ శ్రీనివాసరాజు, డి సెక్షన్ సూపర్డెంట్ పద్మారావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చకిలం శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి ఆబిద్, సిపిఎం పార్టీ ప్రతినిధి కోటా గోపి, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్యనారాయణ, బీఎస్పీ పార్టీ ప్రతినిధి స్టాలిన్, న్యుడెమోక్రసీ డేవిడ్ కుమార్, ప్రజావాణి పార్టీ ప్రతినిధి లింగిరి వెంకటేశ్వర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## దేవుళ్ల శిల్పాలను చెక్కే భవన నిర్మాణ కార్మికుల చీకటి బతుకులోకి నెట్టే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించండి

**వారధి న్యూస్, వనపర్తి:** భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు, వనపర్తి జిల్లా కేంద్రంలో మర్రికుంట నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నిక్సన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా కార్యదర్శి, అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తలుగా ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు అరుణ్ కుమార్, తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఎఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోష, భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మదన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, 1996లో దేశంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చట్టం ప్రవేశ పెట్టి, 2008లో ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసినట్లు గుర్తుచేశారు. అప్పటి నుంచి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ఇటీవల ఆగస్టు 21న సహజ మరణం, ప్రమాద మరణాలకు ఇన్సూరెన్స్ టెండర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను కార్మిక సంక్షేమం కోసం ఖర్చు చేయాలని, అలాగే 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం మరియు 1979 వలస కార్మికుల చట్టాలను రక్షించాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను అందించేందుకు నిబంధనలు రూపొందించాలని, ప్రమాద మరణాలకు 10 లక్షలు, సహజ మరణాలకు 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం, వారు కలెక్టర్ AOకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు గణేష్, తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కిష్టన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆమడ బాకుల వెంకటయ్య, కురుమయ్య, రవి, బుచ్చన్న, ఆంజనేయులు, రమేష్, చెన్నయ్య, శ్రీనివాసులు, నరేందర్, కృష్ణయ్య, మంద మన్యం పాల్గొన్నారు.




## ఆరోగ్య కేంద్రంలో చెట్ల తొలగింపు పై చర్యలకు డిమాండ్

- అఖిలపక్ష ఐక్యవేదిక

**వారధి న్యూస్, వనపర్తి టౌన్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రానికి వెళ్లడంలో తల్లులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అనేక సమస్యలకు తోడుగా, నీడ ఇచ్చే వేప చెట్టును కొట్టివేసి అడ్డంగా వేసి, అందరికి ఇబ్బందులు కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది అఖిలపక్ష ఐక్యవేదిక.ప్రజలు అక్కరకు వచ్చే ఆరోగ్య కేంద్రాల నిర్వహణను ఈ రకమైన చర్యల ద్వారా నానా ఇబ్బందులకు గురి చేస్తూ, మొక్కలు నాటడం, వాటి పేరుతో పైసలు సంపాదించడం, మరియు ఉన్న చెట్లను కొట్టివేయడం వంటివి వనపర్తిలో పరిచయమైంది. చిన్నపిల్లలను ఆసుపత్రికి తీసుకెళ్లడంలో ఇబ్బందులు, పెద్ద పెద్ద మొద్దులు వేసి అందరికి ఇబ్బందులు కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే చెట్టును ఎందుకు కొట్టివేయాలనే కారణం ప్రజలకు సమాధానం చెప్పాలని ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది.ఇకపోతే, ఆరోగ్య కేంద్రాలలో వసతి కల్పన మరియు మెరుగైన పరిస్థితులు సృష్టించవలసిన అవసరాన్ని చెప్తూ, సమీక్ష నిర్వహించి వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష ఐక్యవేదిక కోరింది.



## బీజేపీ సభ్యత్వానికి గ్రామాల్లో అపూర్వ స్పందన

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** చిట్యాల గ్రామంలో, మండల ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, దేశంలో ఇతర రాజకీయ పార్టీలతో భిన్నంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తల నిర్మాణం కలిగి, ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం గల పార్టీగా చరిత్ర సృష్టించిందని తెలిపారు.ప్రతి పోలింగ్ బూత్‌లో 250 సభ్యత్వాలను నమోదు చేయాలని, అందులో మహిళలు, రైతులు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు సభ్యత్వం కలిగి ఉండాలని సూచించారు. జిల్లా అధికార ప్రతినిధి, మండల ఇన్చార్జి పెద్దిరాజు మాట్లాడుతూ, బిజెపి సభ్యత్వానికి గ్రామీణ ప్రాంతాల్లో అనూహ్యమైన స్పందన అందించబడుతోందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలు 420 అబద్ధాలుగా మారాయని, 9 నెలల్లో హామీలు అమలు చేయలేక, ఉత్తుత్తి పేపర్ ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంలో, రుణమాఫీ, ఆసరా పెన్షన్ల పెంపు, నిరుద్యోగ భృతి, 500 రూపాయల సిలిండర్, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వంటి హామీలు అమలు చేయకపోవడంతో, ప్రజలను సమస్యల నుంచి పక్కదారి పట్టిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఘోర పరాజయం తప్పదని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏ. నరేందర్ శెట్టి, జంగిడి బాలరాజు, సిరియాల శ్రీనివాసులు, పరికి శ్రీనివాసులు, బూత్ కమిటీ అధ్యక్షుడు జంగిడి యాదగిరి, సిరియాల తిరుపతయ్య, పోతు భరత్, జంగిడి చందు, కుమ్మరి సాయికుమార్, ఎత్తం సురేష్, మోడల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం మరియు ఇతర ప్రాంతాల్లో, మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ 48 గంటల పాటు నీటి సరఫరాను నిలిపివేయనుంది. ఈ ప్రకటన బుధవారం, కార్యనిర్వహక అభియంత పుట్ట వెంకట్ రెడ్డి ద్వారా విడుదలైంది.పాలమూరురంగారెడ్డి కెనాల్ నిర్మాణం కోసం తిమ్మాజిపేట మండలంలో గుమ్మకొండ వద్ద నాగసాల నీటి శుద్ధి కేంద్రానికి వచ్చే పైపులైన్‌ను బ్రిడ్జి మీదుగా మార్చాల్సి రావడంతో నీటి సరఫరా నిలిపివేయబడుతుంది. ఈ పనిని పూర్తిచేయడానికి సుమారు 48 గంటల సమయం పడుతుందని, ఆ సమయంలో నీటి సరఫరా ఆపివేయబడుతుంది.ఈ ప్రక్రియ వల్ల నాగసాల నుండి నీటి సరఫరా అయ్యే జడ్చర్ల, దేవరకద్ర, మరియు మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గాలలోని 458 గ్రామాలు, భూత్పూర్ మున్సిపాలిటీ, జడ్చర్ల, మరియు మహబూబ్ నగర్ మున్సిపాలిటీలలో పాక్షికంగా నీటి సరఫరా ఉండదు.పాలమూరురంగారెడ్డి ఇరిగేషన్ శాఖ మరియు మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ సామాన్వయంతో ఈ పనులు జరుగుతాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ సమయంలో సహకరించాలని అభ్యర్థించారు.



## జాయింట్ కలెక్టర్ మోహన్ రావును సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** మహబూబ్ నగర్ జిల్లా జాయింట్ కలెక్టర్ గా 14 నెలలు సక్రమంగా సేవలందించిన మోహన్ రావును, బుధవారం, ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు మల్లెపోగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. జాయింట్ కలెక్టర్ మోహన్ రావు, దళితులకు సంబంధించిన భూముల సమస్యలను, ప్రభుత్వ భూముల అక్రమ ఆక్రమణ నివారణను, గైరాన్ భూముల రక్షణను సమర్థవంతంగా నిర్వహించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమం ఇది.ఈ కార్యక్రమంలో రత్నం, రావుల కృష్ణ, భాస్కర్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.




## పోడు భూములు సాగు చేస్తున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఎం డిమాండ్

- **సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి. పర్వతాలు**

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి. పర్వతాలు, బుధవారం లింగాల మండలంలో రాయవరం గ్రామంలో జరిగిన మహాసభలో మాట్లాడుతూ, పోడు భూములు సాగు చేస్తున్న ప్రతి రైతుకీ హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 70 సంవత్సరాలుగా గిరిజనులు పోడు భూములు సాగిస్తూ జీవనం గడుపుతున్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రైతులకు హక్కు పత్రాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా, సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణను సీనియర్ నాయకుడు రామ్ రెడ్డి నిర్వహించారు. సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. పర్వతాలు మాట్లాడుతూ, "తెలంగాణలో 15 లక్షల మంది భూమిలేని రైతులు ఫారెస్ట్ భూములు సాగిస్తున్నారు. గత 20 ఏళ్లుగా కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) పోడు భూముల రైతుల హక్కులు సాధించడానికి పోరాటం చేస్తుంది. ఇప్పటివరకు 20 లక్షల భూములకు హక్కు పత్రాలు అందించాము. మిగతా 20 లక్షల భూములకు కూడా హక్కు పత్రాలు అందించే వరకు ప్రభుత్వాలు మారినా, ఈ ప్రభుత్వంలో కూడా పోరాటం కొనసాగుతుంది," అని అన్నారు.సిపిఎం నేతలు గత టీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటాలను అణచివేయడానికి ప్రయత్నం చేసినట్టు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన 1 సంవత్సరానికి పైగా ప్రజా సమస్యలను పరిష్కరించకపోవడం, రైతుబంధు పథకం సకాలంలో అమలుకు అప్రామాణికత చూపిస్తున్నాయని తెలిపారు."రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ సమస్యలను సత్వర పరిష్కరించాలని, అటవీ ప్రాంతాల్లో పశువుల మేత కోసం అడవుల్లో అనుమతి ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది," అని వారు అన్నారు.ఈ మహాసభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్, మండల ఏరియా కార్యదర్శి శంకర్ నాయక్, గ్రామ కార్యదర్శి స్వామి, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అచ్చంపేట మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:**అచ్చంపేట మార్కెట్ కమిటీకి నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఉదయం 11:00 గంటలకు నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, స్థానిక శాసనసభ సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విచ్చేస్తున్నారు.



## ఓటర్ జాబితాలో అభ్యంతరాలను తెలపాలి

- **కలెక్టర్ రాహుల్ రాజ్**

**వారధి న్యూస్, మెదక్:**గ్రామ పంచాయతీల్లో గల వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రూపొందించి, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించిన జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం డిపిఓ యాదయ్యతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం, మండలాల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు జరగవచ్చని తెలిపారు.

**అంగన్వాడి టీచర్‌ను సన్మానించిన కలెక్టర్**

అంగన్వాడి సెంటర్ పిల్లల చెప్పిన పద్యాలకు ముగ్ధుడై, కలెక్టర్ రాహుల్ రాజ్ అంగన్వాడీ టీచర్‌ను సన్మానించారు. పాపన్నపేట మండలం ఎంకేపల్లిలో పాఠశాల, అంగన్వాడి సెంటర్‌ను పరిశీలించి, ఉత్తమ విద్యాబోధన అందించిన అంగన్వాడి టీచర్‌ను అభినందించి సన్మానించారు.





## గ్రామీణ ఓటరు జాబితా రూపకల్పనలో సహకరించాల్సిన అవసరం

- **28న ఓటర్ల తుది జాబితా**
- **నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:**రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, ఈ నెల 13న ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ జాబితా పై అభ్యంతరాలు మరియు ఆక్షేపణలు ఉన్నట్లయితే, ఈ నెల 21 వరకు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. గ్రామీణ ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. బుధవారం, సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం తో కలిసి, గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పనపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చెప్పారు, "గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 13న గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటర్ జాబితా సిద్ధం చేసి, పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించాము. జిల్లాలో మొత్తం 464 గ్రామ పంచాయతీల పరిధిలోని 4138 వార్డుల్లో 6,45,459 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేసాము.""అభ్యంతరాలను పరిశీలించి, ఈ నెల 26లోగా పరిష్కరించడం జరుగుతుందని, తుది ఫోటో ఎలక్ట్రానిక్ జాబితాను ఈ నెల 28న గ్రామ పంచాయతీ, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో ప్రచురించామని," అన్నారు.ప్రస్తుత జాబితా సాఫ్ట్ కాపీని రాజకీయ పార్టీలకు అందించడం జరుగుతుందని, అభ్యంతరాలు మరియు నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను సెప్టెంబర్ 21 లోపు సంబంధిత ఎంపీడీఓలకు సమర్పించాలని, సెప్టెంబర్ 26లోపు అభ్యంతరాలను పరిష్కరించి, సెప్టెంబర్ 28న తుది ఫోటో ఎలక్ట్రానిక్ జాబితాను విడుదల చేస్తామని వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రామ్ మోహన్ రావు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## వర్షా కాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వారధి న్యూస్, రామప్ప:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి గుత్తి కోయలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చీర్ల శ్రీకాంత్ తెలిపారు. బుధవారం, ట్రాక్టర్ సహాయంతో వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి వాగులు, వంకలు దాటి, మండల కేంద్రానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న తొర్రిచింతలపాడు గుత్తి కోయగూడెం చేరుకొని, అక్కడి ప్రజలకు వైద్య సేవలను అందించారు.చిన్నపిల్లలకు, గర్భిణీలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన టీకాలను ఇచ్చారు. ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించి, అవసరమైన వారికి రక్త నమోనా పరీక్షలు చేసి, మందులను అందజేశారు.ఈ సందర్భంగా, వైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ, ఇంటి చుట్టుపక్కల నీరు నిలవకుండా చూసుకోవాలని సూచించారు. నిలువ నీరు ఉన్న చోట దోమల ఉధృతి పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఎవరికి అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు, దగ్గరలోని ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలనీ, లేదా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి అవసరమైన రక్త పరీక్షలు చేయించుకుని వైద్య సేవలు పొందాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ఓ శోభ, హెల్త్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, ఏఎన్ఎం లు అనురాధ, స్వప్న, వజ్రమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## గోవిందరావుపేటలో నూతన జాతీయ మానవ హక్కుల కమిటీ ఏర్పాటు

**వారధి న్యూస్, ములుగు:**జిల్లాలోని గోవిందరావుపేట మండల కేంద్రంలో బుధవారం, జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మరియు ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు సమక్షంలో గోవిందరావుపేట మండల కమిటీని నియమించారు.నూతన మండల కార్యవర్గం ఈ క్రింది విధంగా ఉంటుందని ప్రకటించారు:

**మండల అధ్యక్షుడు: సన్నగుండ్ల వెంకటేశ్వర్లు**
**ఉపాధ్యక్షుడు: దేవిరెడ్డి మధుసూదన్ రెడ్డి**
**ప్రధాన కార్యదర్శి: డాక్టర్ ఎలగందుల వెంకటేశ్వరరావు**
**సంయుక్త కార్యదర్శి: కొండి రమేష్**
**అధికార ప్రతినిధి: ఎండి అక్బర్**

ఈ సందర్భంగా, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ, అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా సమాజాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావాలని సామాజిక ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. గోవిందరావుపేట నూతన మండల కమిటీ కార్యవర్గాన్ని అభినందించారు.

జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయంగా బలమైన లీగల్ ప్రొసీజర్‌తో ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు తమ సంస్థ ఏర్పాటు చేయబడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు రాజేందర్, జిల్లా ఎన్నికల ఇన్చార్జి, ములుగు పట్టణ అధ్యక్షులు కోడిపాక రవి, జిల్లా అధికార ప్రతినిధి తిప్పని కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాడియాల భూకబ్జాపై విచారణ జరపాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశం

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:**జడ్చర్ల మిడ్జిల్ మండలం వాడియాల గ్రామానికి చెందిన బిస్మిల్లా బీ అనే వృద్ధురాలికి సంబంధించిన భూమి మరియు ఇంటి కబ్జా గురించి వచ్చిన ఫిర్యాదుపై జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మిడ్జిల్ తహసీల్దార్ ను వెంటనే విచారణ చేయాలని ఆదేశించారు.వివరాల ప్రకారం, బిస్మిల్లా బీకి సర్వే నెంబర్ 92అలో 11 ఎకరాల 28 గుంటల భూమి ఉంది. ఆమె నగరానికి వలస వెళ్లి గత 30 సంవత్సరాలుగా అక్కడ పని చేస్తోంది. ఈ కాలంలో కొంతమంది వ్యక్తులు ఆమె చనిపోయిందని అధికారులు నమ్మించి, ఆమె భూమి మరియు ఇంటిని కబ్జా చేసారు. బిస్మిల్లా బీ ఫిర్యాదు ప్రకారం, ఈ భూమి మరియు ఇంటిని మాయం చేసిన వారు ఆమె కులస్థులనూ న్యాయం చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ అనిరుధ్ రెడ్డి



ఆదేశించారు.ఈ వ్యవహారంపై విచారణ జరపాల్సిన విషయం గురించి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గంలో భూకబ్జా సబంధిత మరెవరైనా ఉన్నారో వారికి తీవ్ర పరిణామాలు ఉంటాయని, భూఅక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.




## కూకట్ పల్లిలోని రాందేవరావు ఆసుపత్రికి అవార్డు

**వారధి న్యూస్, కూకట్ పల్లి:**ఆసుపత్రి & హెల్త్‌కేర్ ప్రొవైడర్ల నేషనల్ అక్రెడిటేషన్ బోర్డ్ (NABH) జాతీయ స్థాయిలో నిర్వహించే ఉత్తమ ఆసుపత్రుల వైద్య సేవలకు కూకట్ పల్లిలోని రాందేవరావు ఆసుపత్రి అవార్డును సొంతం చేసుకుంది. జాతీయ స్థాయిలో వంద ఆసుపత్రులకు మాత్రమే ఇచ్చే అవార్డులకు మన రాష్ట్రం నుండి నాలుగు ఆసుపత్రులు మాత్రమే ఎంపిక కావడం విశేషం.న్యూఢిల్లీ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎం ఎ బి హెచ్ నిర్వాహకులు ఈ అవార్డులను అందజేశారు. రాందేవరావు ఆసుపత్రి రజిత పతకం సాధించడంపై ఆసుపత్రి నిర్వాహకులు విక్రమ్ దేవ్ రావు, మీరా రావు, అపర్ణ, ప్రశాంత్ రావు సంబరాలు వ్యక్తం చేశారు. ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ మరియు సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ, జాతీయస్థాయిలో ఆసుపత్రికి అందిన ఈ గుర్తింపుపై గర్వపడుతున్నామని, ఇది తమ బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు .ఈ అరుదైన గుర్తింపును సాధించడానికి సహకరించిన ఆసుపత్రి యాజమాన్యానికి, క్వాలిటీ కంట్రోల్ టీమ్ జనరల్ మేనేజర్ క్రాంతికుమార్, భారతి, ఐటీ సర్వీస్ మేనేజర్ రవీందర్, గోపి కృష్ణ, ఉమశంకర్ మరియు ఆసుపత్రి సిబ్బందికి సీఈవో డాక్టర్ యోబు కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు అందించాలి

- **కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**వారధి న్యూస్, కామారెడ్డి:**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (లింగంపేట్) ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, ఆయన తరగతి గదులు, డార్మెటరీ, వంటశాల, స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడుతూ నాణ్యమైన విద్య, సరైన వసతి సౌకర్యాలు, మరియు నిరంతర హైజీన్ కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.పాఠశాలలో విద్యార్థినులు ఎలా చదువుతున్నారో, భోజనం ఎలా ఉందో తెలుసుకునే కోసం ఆయన అడిగారు. అలాగే, అనుమతి లేకుండా విద్యార్థినులు బయటకు వెళ్ళడం జరుగుతుందా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనం అందించడానికి పాఠశాల ప్రిన్సిపాల్ కు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డీఓ రంగనాథ రావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిని రజిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, ప్రిన్సిపాల్ డా. వనిత, తహసీల్దార్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి సమస్యలపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో గాంధీ చర్చ

**వారధి న్యూస్, శేరిలింగంపల్లి:**శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికె పూడి గాంధీ మరియు కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్, జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని బుధవారం జలమండలి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో, నియోజకవర్గంలోని వివిధ జల మరియు డ్రైనేజీ సంబంధిత సమస్యలపై చర్చ జరిగింది.ఎమ్మెల్యే గాంధీ, నియోజకవర్గంలో ఉన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తక్షణం నిధులు మంజూరి చేయాలని, అలాగే పెరుగుతున్న జనవాసాలకు అనుగుణంగా మంచినీటి పైప్‌లైన్ నిర్మాణం కోసం అదనపు నిధులు అందించాలని కోరారు. వర్షాల కారణంగా ఏర్పడిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజల దాహార్తి తీర్చేందుకు అదనపు మంచినీటి విడుదల అవసరమని తెలిపారు.

జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, పైన పేర్కొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి యూజీడీ పైప్‌లైన్ నిర్మాణం కోసం నిధులు మంజూరి చేస్తామని, అదనపు మంచినీటి పైప్‌లైన్ నిర్మాణానికి కూడా నిధులు అందిస్తామని తెలిపారు. సీవరేజ్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని, దశల వారీగా నిధులను సమకూరుస్తామని చెప్పారు. ఎమ్మెల్యే గాంధీ, అశోక్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

6
గురువారం,
19.09.2024
# వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్

# కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా..

- **కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద**

**వారధి న్యూస్, కుత్బుల్లాపూర్:** కాలనీల సంక్షేమ సంఘాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, కాలనీల అభివృద్ధి కోసం కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద చెప్పారు. బుధవారం, జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎన్ క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు, అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా, ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ, అసోసియేషన్ సభ్యులు ఐకమత్యంతో పనిచేసి, అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. వారి సహకారంతో, కాలనీల అభివృద్ధికి తమ ప్రాముఖ్యత ఇస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దండమూడి ఎన్ క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు: అధ్యక్షులు కిరణ్ కుమార్, జనరల్ సెక్రటరీ వేణు గోపాల్, కోశాధికారి నాగరాజు పుప్పాల, ఇందిరా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వినయ్ మిశ్రా, స్వరూప తదితరులు పాల్గొన్నారు.





## గంజాయి, డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

**వారధి న్యూస్, కొండపాక:** గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం పై విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని సిద్దిపేట త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ సూచించారు. బుధవారం కొండపాక మండలం దుద్దెడ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాల అవలక్షణాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా, సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ, విద్యార్థి దశలో చదువుపై మాత్రమే శ్రద్ధ పెట్టాలని, ఎలాంటి డ్రగ్స్ మత్తు పదార్థాలకు లొంగిపోకూడదన్నారు. కష్టపడి చదివి మంచి పేరు తెచ్చుకోవాలని, విద్యే మన భావితరాలను తీర్చిదిద్దుతుందని చెప్పారు. చదువే సర్వస్వంగా భావించి, మంచి పౌరులుగా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు లక్ష్మి, పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## జడ్చర్ల ప్రభుత్వాసుపత్రి లిఫ్ట్ మరమ్మత్తుల కోసం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నేరుగా డీఎంహెఓకి ఫిర్యాదు

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలోని లిఫ్ట్ వ్యవస్థ తక్షణం మరమ్మత్తులు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెఓ) ను కోరారు. ఆస్పత్రిలో రెండు లిఫ్ట్ లు ఉండగా, వాటిలో ఒకటి క్షతగాత్రంగా ఉంది, మరియు డయాలసిస్ విభాగంలో ఉన్న మరో లిఫ్ట్ బుధవారం మొరాయించింది.ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను లిఫ్ట్ పరిస్థితి గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ, వీటి మరమ్మత్తు కోసం ఒప్పందం చేసిన సంస్థను ఫిర్యాదు చేసినప్పటికీ, వారు స్పందించలేదని చెప్పారు.ఈ నేపథ్యంలో, ఎమ్మెల్యే డీఎంహెఓకి ఫిర్యాదు చేసి, లిఫ్ట్ లను వెంటనే మరమ్మత్తులు చేయించాలని, అలాగే లిఫ్ట్ నిర్వహణలో నిర్లక్ష్యం చూపించిన సంస్థపై చర్యలు తీసుకోవాలని కోరారు. రోగులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నందున, ఈ సమస్యను తొందరగా పరిష్కరించాలని పేర్కొన్నారు.




## తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అధిక నిధులు అందిస్తుంది

- **బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్**

**వారధి న్యూస్, మల్కాజిగిరి :** తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు అందిస్తుందని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. బుధవారం సఫిల్‌గూడ రైల్వే స్టేషను నూతన భవనాన్ని జాతికి అంకితం చేసిన ఈటెల రాజేందర్, అప్పటి నుంచి ఇప్పటి వరకు రాజకీయాలు చేసిన అనుభవాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా, గతంలో ప్రతిపక్షంలో ఉన్న నిధులు అందక పోవడం వంటి సమస్యలు ఎదురైనప్పటికీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం రైల్వే అభివృద్ధి కోసం భారీ నిధులు కేటాయించిందని చెప్పారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషను ఆధునీకరణకు 750 కోట్లు వెచ్చించడం ఇందుకు ఉదాహరణ అని అన్నారు.అంతేకాకుండా, 990 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్లు 34 వేల కోట్ల రూపాయలతో నిర్మించబడినట్లు వెల్లడించారు. అలాగే, మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న రైల్వే స్టేషన్లు, లైన్లు పరిశీలించి, బ్రిడ్జ్ పనులు, ఎంఎంటీఎస్ పెంపు వంటి అభివృద్ధి పనులు కేంద్రం నిధులతో కొనసాగుతున్నాయని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వ నిధుల సవాళ్లను ఉద్దేశించి, కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిధులు అందిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల సంబంధిత సమన్వయం అవసరం అంటూ స్పష్టం చేశారు. తుర్కపల్లి నగర్, వాజ్ పేయి నగర్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలని, ఎంపీ రాజేందర్ సూచించారు.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలన

- **ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

**వారధి న్యూస్, కూకట్‌పల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయానగర్ కాలనీలో నిర్మాణం జరుగుతున్న పదహారు లక్షల రూపాయల సీసీ రోడ్ల పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా, కార్పొరేటర్ మాట్లాడుతూ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల ఆధారంగా, రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డును లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులను నివారించేందుకు ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో, ఏఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, విష్ణు, వెంకట్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య కేంద్రాలపై అకస్మిక తనిఖీ

**వారధి న్యూస్, మరిపెడ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పురుషోత్తమాయ గూడెం, ఎల్లంపేట మరియు చిల్లంచర్ల ఆరోగ్య కేంద్రాలను బుధవారం నాడు డాక్టర్ నాగేశ్వరావు అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా, అసంక్రామిక వ్యాధులు, ముఖ్యంగా బీపీ మరియు షుగర్ పేషెంట్ల రిజిస్టర్ల వెరిఫికేషన్ జరిపారు. ప్రతి నెలా ఫాలోప్ చేసి, తప్పనిసరిగా ఆన్లైన్ నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరికి నెలకు సరిపడా మందులు పంపిణీ చేయాలని, బీపీ మరియు షుగర్ అదుపులో ఉన్నప్పుడు గుండె జబ్బులు, పక్షవాతం, కిడ్నీ సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చని డాక్టర్ నాగేశ్వరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపెర్వైసర్ కృష్ణ, ఆచార్యులు, పల్లె దవాఖాన సిబ్బంది సతీష్, ఉపేంద్ర, ఎఎన్ఎమ్ పద్మ, హుస్సేన్ బీ, మహిబూబ్, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## దర్జాగా మద్యం బెల్ట్ షాప్ వ్యాపారం

- **చుట్టుపక్కల ఉన్న మహిళలకు ఇబ్బందిగా మారిన మద్యం బెల్ట్ షాప్**
- **ఎక్సైజ్ అధికారులు మద్యం బెల్ట్ షాపుల వైపు కన్నెత్తి చూడని వైనం**


**వారధి న్యూస్ ,జనగామ :** జనగామ పట్టణం వివర్స్ కాలనీ లో ఇండ్ల మధ్యలో బెల్ట్ షాప్ పెట్టడం వల్ల అర్థ రాత్రి వరకు యువత తాగిన మైకంలో దారిన వచ్చి పోయే వారితో గొడవలు నిత్యకృతం గా మారాయి. వివరాల లోకి వెళ్తే జనగామ పట్టణం చిటకోడూరు రోడ్డు లో ఉన్న వివర్స్ కాలనిలో ఇండ్ల మధ్యలో ఓ వ్యక్తి తన ఇష్టాను సారంగా మద్యం బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఇండ్ల మధ్యలో ఉండటం వలన అక్కడున్న స్థానికులు ముఖ్యంగా ఆడవాళ్లకు, చిన్నపిల్లలకు, విద్యార్థులకు, యువతీయులకు, ఆ దారి నుండి బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఈ మద్యం బెల్ట్ షాప్ లో మద్యం తాగి మల, మూత్రలు ఇంటి పక్కనే విసర్జించడం తో పాటు నిత్యం గొడవలు జరుగుతున్నాయి. చుట్టుపక్కల ఇంట్లో ఉన్నవారు ఈ బెల్ట్ షాపులు ఈ మద్యం సేవించిన వాళ్లను చూసి భయభ్రాంతులకు గురి అవుతున్నారు. దీని పై స్థానికులు సంబంధించిన ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారమిచ్చిన ఫలితం లేకుండా పోయింది. తక్షణమే ఎక్సైజ్ అధికారులు, స్థానిక పోలీసులు మద్యం బెల్ట్ షాపును మూసివేస్తే, ఇక్కడున్న ప్రజలకు మహిళలకు విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందని స్థానికులు ఉన్నతాధికారులతో మొరపెట్టుకుంటున్నారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వయంగా లేఖ రాస్తామని వారు హెచ్చరించారు.



## కాప్రా మున్సిపాలిటీలో అక్రమ కట్టడాలు కూల్చివేత

- **ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు**
- **ఎమ్మార్వో సుచరిత**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** జోహార్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో సర్వేనెంబర్ 318 ఆర్మీ కాలేజీ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఎదురుగా ఉన్నట్టువంటి అక్రమ కట్టడాలు కాప్రా ఎమ్మార్వో సుచరిత రెవెన్యూ అధికారులతో కలిసి కూల్చివేశారు. అనుమతులు లేకుండా నిర్మించిన షట్టర్లను తొలగించామని వెల్లడించారు. అనుమతులు లేకుండా ఇలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్ట రాదని, అదేవిధంగా ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

- **మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ గణపతి ఆలయంతో 11 రోజులు గణేష్ నవరాత్రి ఉత్సవాలు బుధవారం ముగిసాయి. బుధవారం ఉదక శాంతి అపబృత స్థాన్నం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ని మొండా మార్కెట్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ కొంతం దీపిక దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ గణపతి మహారాజు ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నానని తెలిపారు.





## గణేష్ లడ్డూ దక్కించుకున్న లండన్ తెలుగమ్మాయి

**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ నియోజకవర్గం పార్సిగుట్టలో ఎం సి హెచ్ కాలనీలో అవిఘ్న ఫ్రెండ్స్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కమిటీ గణేష్ చేతిలో పూజలు అనుకున్న లడ్డును వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాట లో వేలం పాటలు ఫోన్లోనే లండన్ లో చదువుతున్న కుమారి రాగిరి రుచిత గౌడ్ రూ. 80 ల కు గణేష్ లడ్డూను దక్కించుకున్నారు. ఈ గణేష్ లడ్డూ ఈ సంవత్సరం మా కుటుంబానికి ఎక్కడ మాకు అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు. ఆమె తరపున తన సోదరుడు అభినవ్ గౌడ్ లడ్డును అందుకున్నారు.




## వయో వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** అక్టోబర్ 1న వయో వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని బుధవారం, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. ఆమె పేర్కొన్న దాని ప్రకారం, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వయోవృద్ధులకు ప్రత్యేక చికిత్సలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, ప్రతి గురువారం ఈ చికిత్సలు అందుబాటులో ఉండాలని వైద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మతిమరుపు వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు గుర్తింపు కార్డులు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. అలాగే, ప్రతి మండలంలో సీనియర్ సిటిజెన్ కమిటీలను ఏర్పాటు చేసి, వృద్ధులకు మరింత సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి ఆర్ డి ఓ పి డి నరసింహులు, ఆర్డీవో నవీన్, జిల్లా వైద్యాధికారి పద్మ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా సీనియర్ సిటిజెన్ కమిటీ సభ్యులు నాగేంద్ర స్వామి, జగపతిరావు, పవన్ కుమార్, నరసింహులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## తమ హక్కుల సాధన కోసం కార్మికులు ఉద్యమించాలి

- **సీఐటీయూ రుద్రకుమార్**

**వారధి న్యూస్, గండిపేట్:** సీఐటీయూ కాటేదాన్ క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల సాధన కోసం రిలే నిరాహార దీక్షలు బుధవారం నిర్వహించాయి. దీక్షలకు ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ జాజాల రుద్రకుమార్ మాట్లాడుతూ, కార్మికులు తమ హక్కులను సాధించుకోవడానికి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు.కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో అనేక పరిశ్రమలు ఉన్నప్పటికీ, వలస కార్మిక చట్టం 1979ను అమలు చేయడం లేదని, కార్మికులకు కనీస వేతనం ₹26,000 ఇవ్వాలని, అలాగే ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, వసతి వంటి సౌకర్యాలు కల్పించాలని ఆయన సూచించారు. పరిశ్రమల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, లేబర్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేయాలని, కార్మికులకు ఉన్న సమస్యలపై అధ్యయనాలు జరిపి పరిష్కారం తీసుకురావాలని ఆయన కోరారు. ఈనెల 30న నిర్వహించబోయే కార్మిక భవన్ ముట్టడి ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ కాటేదాన్ క్లస్టర్ నాయకులు బి. బాలరాజ్, ఎన్. గోపాల్, ఎస్. రంగయ్య, ఎం. వెంకటేష్, డీకే. రాములు, కే. రాజు, కే. సత్యనారాయణ, ఎండి. సత్తార్, జావిద్, ఎం. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




## నాణ్యత లేని హోటల్‌కు రూ.10 వేల జరిమానా

- **బండ్లగూడ జాగీరు మున్సిపల్ కమీషనర్ శరత్‌చంద్ర**

**వారధి న్యూస్, గండిపేట్:** బండ్లగూడలో నాణ్యత ప్రమాణాలను పాటించని హోటల్‌కు బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి. శరత్‌చంద్ర బుధవారం రూ.10 వేల జరిమానా విధించారు. హైదర్షాకోట్ శాంతినగర్‌లోని శ్రీ రమణ మహర్షి పుడ్ కోర్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన కమీషనర్, హోటల్ యాజమాన్యం నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడాన్ని గుర్తించారు.కమీషనర్ హెచ్చరిక చేస్తూ, హోటల్ యాజమాన్యం ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే హోటల్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రావణ్, శానిటరీ జవాన్లు మల్లేష్, నరేందర్, రాము, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com





- తమిళనాడులోని శ్రీరంగం ఆలయాన్ని పోలిన శ్రీరంగాపురం దేవాలయం
- సినిమాలు, సీరియళ్ల షూటింగ్, యాత్రికు లతో టూరిజానికి అవకాశాలు

# అద్భుత శిల్పకళా నిలయం శ్రీ రంగనాథుని ఆలయం



**వారధి న్యూస్ :**

తెలంగాణలోని పురాతన దేవాలయాల్లో ఒక దేవాలయం. సా.శ.165070 మధ్యకాలంలో రాజు రామేశ్వర్ రావు వంశీయులు వనపర్తి సంస్థానం శ్రీరంగపూర్ లోని రత్న పుష్కరిని సరస్సు కట్టపై ఈ ఆలయాన్ని నిర్మించారు. ఇది తమిళనాడులోని శ్రీరంగ దేవాలయాన్ని పోలివుంది.

దంతకథ ప్రకారం, దక్షిణ దేశ యాత్రలకు వెళ్ళిన రాజా బహిరీ గోపాలరావు శ్రీరంగానికి వెళ్లి అక్కడి శ్రీ రంగనాయకస్వామి ఆలయాన్ని చూసి ఆకర్షితుడయ్యారు. ఆయన తన రాజ్యంలో కూడా ఒక రంగనాయకస్వామి ఆలయాన్ని నిర్మించాలనుకున్నారు. తర్వాత రంగనాయకుడు (విష్ణుమూర్తి) ఆయన కలలో ప్రత్యక్షమై, తన విగ్రహం రాజ్యంలో ఉంది మరియు ఒక గరుడ పక్షి ఆ స్థలాన్ని చూపిస్తుందని తెలిపాడు. మరుసటి రోజు, శ్రీకృష్ణదేవరాయలు ఆ గరుడ పక్షిని అనుసరించి, కొట్టకోట మరియు కన్వాయపల్లి పర్వతాల మధ్య విగ్రహాన్ని కనుగొన్నారు.
ఆ విగ్రహాన్ని 'కొరివిపాడు' గ్రామానికి తీసుకొని వచ్చి ఆలయమును నిర్మించి ప్రతిష్ఠించాడు. అప్పటి నుండి నుండి కొరివిపాడు గ్రామం శ్రీరంగాపురంగా పేరొందింది. ఆలయం చుట్టూ రాజా రామేశ్వరరావు శ్రీరంగ సముద్రము అనే పెద్ద చెరువును త్రవ్వించాడు. ఈ ఆలయం విజయనగర శిల్పకళకు అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది. ఈ ఆలయం వనపర్తి సంస్థానం రాజులచే రత్న పుష్కరిణి చెరువు కట్టపై నిర్మించబడింది.

**అద్భుత శిల్పకళా... :**
అద్భుతమైన శిల్పకళా సౌందర్యంతో, ఆలయం కింద మూడు నేల మాలిగ లలో అత్యంత విలువైన అద్భుతంగా గీయబడిన తంజావూరు చిత్రపటాలు, ఆలయంలోని మూలవిరాట్ శేషశయనుడై అభయహస్తంతో భక్తులకు దర్శనం ఇచ్చే శ్రీ రంగనాథుడు, స్వామివారికి సేవ చేస్తూ శ్రీదేవి, భూదేవి గర్భగుడిలో భక్తులు దర్శనం చేసుకుంటూ అద్భుత ఆధ్యాత్మిక చింతనకు లోనవుతున్నారు.

**పర్యాటక కేంద్రంగా.....**


శ్రీ రంగనాథుని దేవాలయం చుట్టూ మూడు వైపులా ద్వీపకల్పం వలె రంగసముద్రం బాలెన్సింగ్ రిజర్వాయర్ నీటితో పర్యాటకులకు ఆహ్లాదం కల్పించడమే కాకుండా, రిజర్వాయర్లో బోటింగ్ టూరిజం కోసం మరపడవలను ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ రంగనాయక స్వామి ఆలయానికి చేరుకొనుటకు వనపర్తి జిల్లా కేంద్రం నుండి కంచిరావుపల్లి మీదుగా శ్రీరంగాపురం మండల కేంద్రానికి, మరియు పెబ్బేరు నుండి వెంకటాపూర్ రోడ్డు మార్గం ద్వారా శ్రీ రంగనాథ స్వామి ఆలయానికి మంచి రోడ్డు మార్గం ఏర్పాటు చేయబడి ఉంది. శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో మంచి వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తే అధిక సంఖ్యలో యాత్రికులు రావడంతో పాటు, ఎక్కువ సంఖ్యలో సినిమా షూటింగ్లో సీరియల్ లో నిర్మించడమే కాకుండా, టూరిజం అభివృద్ధి చెందుతుండటంలో ఎలాంటి సందేహం లేదు. ఈ క్షేత్రానికి జాతీయ స్థాయిలో మంచి ప్రాధాన్యత ఉంది. కర్ణాటక (గుల్బర్గా, రాయచూరు, సిందనూర్) వంటి సరిహద్దు ప్రాంతాలు, తమిళనాడు మరియు మహారాష్ట్ర నుండి యాత్రికులు/ పర్యాటకులు ఈ క్షేత్రాన్ని సందర్శిస్తున్నారు.

ఆలయం శ్రీకృష్ణదేవరాయల దేవాలయాల సమూహం యాజమాన్యంలో ఉంది, దీని నిర్వహణను శ్రీ జె. కృష్ణదేవ రావు చూస్తున్నారు. ఈ దేవాలయాల సమూహం వనపర్తి, పెద్దగూడెం, రాజనగరం, కనైపల్లె మరియు కొత్తపేట ప్రాంతాల్లో ఉన్నాయి.

**ఉత్సవాలు :**


నవరాత్రుల సమయంలో ప్రతిరోజు సుమారు 20,000 మంది పర్యాటకులు 9 రోజుల పాటు ఈ ఆలయాన్ని సందర్శిస్తారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆలయ అధికారులు ఒక నెల పాటు 'కొటాయ్ ఉత్సవాలు' నిర్వహిస్తారు, ఈ సమయంలో రోజుకు సుమారు 5,000 మంది పర్యాటకులు వస్తారు. అదే విధంగా, మార్చిలో 15 రోజులు పాటు రథోత్సవం నిర్వహిస్తారు, దీనికి సుమారు రోజుకు 20,000 మంది సందర్శకులు వస్తారు. శ్రావణ మాసంలో కూడా ప్రతిరోజు సుమారు 5,000 మంది సందర్శకులు వస్తారు. గ్రీష్మం, శీతాకాలం, పాఠశాలలు & కళాశాలలకు సెలవులు ఉన్న సమయంలో 23 నెలల పాటు ఆలయానికి పర్యాటకుల సంఖ్య అధికంగా ఉంటుంది. ఈ సమయంలో రోజుకు సుమారు 2,000 మంది పర్యాటకులు ఈ క్షేత్రాన్ని సందర్శిస్తారు












8
గురువారం,
19.09.2024

వారధి
తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

# Movie Time మూవీ టైమ్



## 'మెకానిక్ రాకీ' నుంచి సాంగ్ రిలీజ్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హైలీ యాంటిసిపేటెడ్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'తో రాబోతున్నారు. రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి SRT ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మిస్తున్నారు. ఫస్ట్ లుక్, ఫస్ట్ గేర్, ఫస్ట్ సింగిల్ ఇలా ప్రతి ప్రమోషనల్ మెటీరియల్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మ్యూజికల్ ప్రమోషన్లలో భాగంగా మేకర్స్ సెకండ్ సింగిల్- ఓ పిల్ల సాంగ్ ని రిలీజ్ చేశారు. ఓ పిల్లా పెప్పీ బీట్స్ తో ఇన్స్టంట్ గా లవ్ లో పడే బ్యూటిఫుల్ నంబర్. ఇటీవలే సరిపోదా శనివారం కోసం బ్లాక్‌బస్టర్ ఆల్బమ్‌ని అందించిన జేక్స్ బెజోయ్ మెకానిక్ రాకీలోని సాంగ్ సిట్యువేషన్ కి పర్ఫెక్ట్ నెంబర్ అందించారు. ఈ పాట రాకీ, ప్రియగా కనిపించిన లీడ్ యాక్టర్స్ లవ్ స్టోరీని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. బి-టెక్ సమయంలో తన ప్రేమను తన అమ్మాయికి ప్రపోజ్ చేసే ఛాన్స్ మిస్ చేసుకున్న హీరో మళ్లీ ఆమెతో కలిసే అవకాశం రావడంతో ఆనందపడతాడు. కృష్ణ చైతన్య రాసిన లిరిక్స్ హీరో లవ్ పై వున్న ఫీలింగ్స్ ని ప్రజెంట్స్ చేస్తోంది. నకాష్ అజీజ్ ఈ పాటను అద్భుతంగా పాడారు. ఈ పాటలో విశ్వక్ సేన్, మీనాక్షి బ్యూటీఫుల్ గా కనిపించారు. విజువల్స్ ప్లజెంట్ గా వున్నాయి.



## 21న 'జర్నీ' రీ రిలీజ్

శర్వానంద్, అనన్య, జై, అంజలి ప్రధాన పాత్రల్లో వచ్చిన జర్నీ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎంత పెద్ద విజయాన్ని సాధించిందో అందరికీ తెలుసు. తమిళ్ డబ్బింగ్ మూవీగా తెలుగు ఆడియెన్స్ ముందుకు వచ్చింది. 2011 డిసెంబర్ 16న థియేటర్లలో రిలీజ్ అయి బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. జర్నీ పాటలు అప్పటి కుర్రకారుని కట్టి పడేశాయి. రెండు ప్రేమ కథలు సమాంతరంగా చూపించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు నాటి మ్యాజికల్ లవ్ స్టోరీని లక్ష్మీ నరసింహ మూవీస్ మళ్లీ తెరపైకి తీసుకొస్తోంది. అసలే టాలీవుడ్‌లో ప్రస్తుతం రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తోంది. ఈ క్రమంలో సెప్టెంబర్ 21న జర్నీ మూవీని రీ రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. దాదాపు పన్నెండేళ్ల తరువాత మళ్లీ ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సుప్రియ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సినిమా రీ రిలీజ్ కాబోతోంది. ఆల్రెడీ బుకింగ్స్ కూడా ఓపెన్ అయ్యాయి. హార్ట్ టచ్చింగ్ ఎమోషనల్ మూవీగా వచ్చిన జర్నీ మూవీ తెలుగులో భారీ బ్లాక్‌బాస్టర్ అయింది. మరి ఇప్పుడు ఈ సినిమా ఇప్పటి ఆడియెన్స్ ఎలా ఆకట్టుకుంటుందో.. అప్పటి ఆడియెన్స్‌కు ఎంతలా నోస్టాల్జిక్ ఫీలింగ్ ఇస్తుందో చూడాలి. ఆల్రెడీ బుకింగ్స్ జోరందుకున్నాయని బుక్ మై షో ట్రెండ్ చూస్తే తెలుస్తోంది.

## శ్రీలీలపై ఫుల్ ఫోకస్..



యంగ్ బ్యూటీ శ్రీలీల.. ఇండస్ట్రీలోకి వచ్చిన తక్కువ టైమ్ లోనే ఎక్కువ పాపులారిటీ, క్రేజ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్లకు ఏ మాత్రం తీసిపోదు అన్నట్లుగా ఫేమ్ ను దక్కించుకుంది అమ్మడు. అచ్చ తెలుగు అమ్మాయి అయినప్పటికీ కన్నడ మూవీ ద్వారా సినీ ఇండస్ట్రీకి పరిచయమైంది. శ్రీలీల డెబ్యూ మూవీ కిస్ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయింది. ఆ తర్వాత రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన పెళ్లి సందD మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా యావరేజ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ శ్రీలీల తన అందం, అభినయంతో మంచి పేరు సంపాదించుకుంది. ఆ తర్వాత రవితేజ ధమాకా మూవీలో యాక్ట్ చేసి ఒక్కసారి లైమ్ లైట్ లోకి వచ్చేసింది. సెన్సేషనల్ హీరోయిన్ గా మారి.. టాలీవుడ్ లో ఓ రేంజ్ లో అవకాశాలు అందుకుంది. ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా తొమ్మిది ఆఫర్లు కొట్టేసింది. కానీ ఆమె నటించిన సినిమాల్లో నందమూరి బాలకృష్ణ భగవంత్ కేసరి మూవీ తప్ప మిగతా చిత్రాలు అన్నీ అంతగా మెప్పించలేకపోయాయి. దీంతో కాస్త స్లో అయిన శ్రీలీల.. ఇప్పుడు మళ్లీ ఫామ్ లోకి వచ్చేసి నాన్ స్టాప్ గా షూటింగ్స్ లో పాల్గొంటోంది. బాలీవుడ్, కోలీవుడ్ లో తన సత్తాను ప్రూవ్ చేసుకోవాలని చూస్తోంది. పాన్ ఇండియా లెవెల్ లో పేరు సంపాదించుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. త్వరలోనే బీ టౌన్ లోకి అడుగుపెట్టనుంది. అయితే కొద్ది రోజులుగా నేషనల్ వైడ్ గా మీడియా దృష్టంతా శ్రీలీలపై పడ్డట్టు కనిపిస్తుంది. అందుకు కారణం తెలియకపోయినా.. ఫోకస్ పడిన విషయం మాత్రం నిజమనే చెప్పాలి. బాలీవుడ్ లోకి అమ్మడు ఎంట్రీ ఇవ్వనున్న నేపథ్యంలో ఇలా జరుగుతుందేమోనని కొందరు అంటున్నారు. బీ టౌన్ స్టార్, దేవర విలన్ సైఫ్ అలీ ఖాన్ వారసుడు ఇబ్రహీం అలీ ఖాన్ డెబ్యూ మూవీతో శ్రీలీల.. నార్త్ లోకి ఎంట్రీ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇబ్రహీం హీరోగా చేస్తున్న దిలేర్ మూవీ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతోంది. ఆ సినిమాలో హీరోయిన్ గా సౌత్ బ్యూటీ శ్రీలీలను ఫిక్స్ చేసినట్లు ఇప్పటికే వార్తలు వస్తున్నాయి. త్వరలోనే అఫీషియల్ అనౌన్స్మెంట్ రానుందని తెలుస్తోంది. హీరో వరుణ్ ధావన్ సరసన హీరోయిన్ గా శ్రీలీల నటించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. బల్వీందర్ సింగ్ జంజువా దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న చిత్రం మిట్టిలో శ్రీలీలను హీరోయిన్ గా ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. అక్టోబర్ నెలలో ఆ మూవీ పట్టాలెక్కనుందని బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. మరి సౌత్ లో మంచి క్రేజ్ సంపాదించుకున్న అమ్మడు.. నార్త్ లో ఎలా మెప్పిస్తుందో వేచి చూడాలి.